
నల్లగొండ
వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
గురువారం 20, ఫిబ్రవరి 2025 16 పేజీలు



## ప్రజల వద్దకే వెళ్లి సమస్యలు పరిష్కరించాలి



జిల్లా కలెక్టర్ హనుమంతరావు,

వివరాలు 16 పేజీలో...

# బోనం కుండల్లో పొంగించిన పాలు

- దైవదర్శనం చేసుకున్న రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- జాతర సరళిని పరిశీలించిన మల్టీ జోన్ ఐజి సత్యనారాయ ణ
- భక్తిశ్రద్ధలతో నెలవారం భక్తులకు వినిపించిన కథలు
- నాలుగవ రోజు పోటెత్తిన భక్తులు

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)

సూర్యాపేట జిల్లా దురాజ్పల్లిలో శ్రీ లింగమంతుల స్వామి జాతరకు భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. నాలుగవ రోజైన బుధవారం భక్తుల తాకిడి తగ్గలేదు. పెద్దగట్టుకు భక్తులు పోటెత్తుతున్నారు. స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటున్నారు. కోరిన కోరికలు తీరాలని వేడుకుంటున్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా అధికార యంత్రాంగము ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ చర్యలు తీసుకుంటున్నారు.






# తవ్విన కొద్దీ వెలుగులోకి వస్తున్న అవకతవకలు

- లేని భూములను సృష్టిస్తున్న రెవెన్యూ శాఖ
- భూ భారతికి తప్పని రెవెన్యూ తిప్పలు
- ఆరేండ్లుగా నలిగిపోతున్న భూ సమస్యలు
- అధికార యంత్రాంగానికే గుదిబండగా మారిన రెవెన్యూశాఖ
- తలలు పట్టుకుంటున్న క్షేత్రస్థాయి అధికారులు
- అధికారుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్న అన్నదాతలు
- తీరని భూ సమస్యలు

భువనగిరి, ప్రభాతవార్త :

లేని భూములలో రెవెన్యూ శాఖ సృష్టిస్తుండడంతో గ్రామీణ ప్రాంతాలలో రోజు రోజుకు భూ సమస్యలు పెరిగిపోతున్నాయి. క్షేత్రస్థాయిలో భూ సమస్యలకు చెక్ పెట్టాలని గత ప్రభుత్వం భూ ప్రక్షాళన రికార్డులను శ్రీకారం చుట్టి అనేక ప్రయత్నాలకు ముందడుగు వేసింది.



# వేసవిలో నీటి సమస్య ఏర్పడకుండా చూడాలి

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)

జిల్లాలోని వచ్చే మూడు మసాల్లో ఎక్కడకూడా నీటి ఎద్దడి సమస్యలు రాకుండా పక్కా ప్రణాళికతో నీటి ఎద్దడి నివారణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఇమామ్ పేట లోని మిషన్ భగీరద నీటి శుద్ది 95 ఎం ఎల్ డి కేంద్రాన్ని పరిశీలించి అధికారులకు దిశానిర్దేశయం చేసారు. నీటి శుద్ధి కేంద్రం పరిధిలోని రెండు మున్సిపాలిటీలు సూర్యాపేట మరియు కోదాడ, అలాగే మండలాలు చిలుకూరుకింద 19 గ్రామాలు, కోదాడ కింద 24 గ్రామాలు, అనంతగిరి కింద 24 గ్రామాలు,, మునగాల కింద 32 గ్రామాలు,నడిగూడెం కింద 17 గ్రామాలు,పెన్ పహాడ్ కింద 52 గ్రామాలు అదేవిదంగా సూర్యాపేట పరిధిలోని 15 గ్రామీణ ఆవాసాలు, 4 విలీన ఆవాసాలు లకు మిషన్ భగీరథ త్రాగు నీటి సరఫరా వేసవిలో నిరంతరం జరగాలని ఆదేశించారు.ఈ కార్యక్రమం లో మిషన్ భగీరథ ఈ ఈ అరుణాకర్ రెడ్డి గ్రిడ్, ఈ ఈ శ్రీనివాస్ రావు ఇంట్రా, డిపిఓ నారాయణ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మిషన్ భగీరథ డి ఈ రాజేందర్ పాండు తదితరులు పాల్గొన్నారు.

2లో...

## ఇసుక రీచ్‌ల నుండి సరఫరా చేసే ఇసుక పై పూర్తి నిఘా


జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త ఫిబ్రవరి 19

## ఘోర రోడ్డు ప్రమాదం

- తండ్రి కొడుకుల మృతి..
- మరో ముగ్గురికి తీవ్ర గాయాలు

వివరాలు 2 లో..



# -తవ్విన కొద్ది వెలుగులోకి వస్తున్న అవకతవకలు

*భువనగిరి, ప్రభాతవార్త :*

లేని భూములలో రెవెన్యూ శాఖ సృష్టిస్తుండడంతో గ్రామీణ ప్రాంతాలలో రోజు రోజుకు భూ సమస్యలు పెరిగిపోతున్నాయి. క్షేత్రస్థాయిలో భూ సమస్యలకు చెక్ పెట్టాలని గత ప్రభుత్వం భూ ప్రక్షాళన రికార్డులను శ్రీకారం చుట్టి అనేక ప్రయత్నాలకు ముందడుగు వేసింది. 2017 -2018 సంవత్సరంలో చేపట్టిన భూ దస్త్రాల ప్రక్షాళనలో భాగంలో (ఎల్ఆర్యూపీ)లో భూ రికార్డులపై అవగాహన సిబ్బందిచే ఇష్టారీతిగా రికార్డులను ఆన్‌లైన్‌లో పొందుపరిచే బాధ్యతలను అప్పగించారు. ఇక్కడ అనేక తప్పులు దొర్లాయి. ఒక సర్వే నెంబర్‌లో ఉండాల్సిన భూ విస్తీర్ణానికి అడ్డగోలుగా విస్తీర్ణాన్ని పెంచారు. అనేక పర్యాయాలు గ్రామసభలు నిర్వహించి భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని ఎన్నో రూపకల్పన చేసి ధరణి పోర్టల్‌కు నవంబర్ 02, 2020న శ్రీకారం చుట్టింది. ఆశయం ఎంతో మంచిదైనప్పటికి అధికారుల అలసత్వంతో తప్పుల తడకగా మారిన రెవెన్యూ రికార్డులు సరి చేయడానికి ఆరేండ్లుగా క్షేత్రస్థాయిలోని అధికారులు తలలు పట్టుకుంటున్న సమస్యలు మాత్రం తీరడం లేదు. యేండ్ల తరబడి నుంచి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ భూ సమస్యలను పరిష్కరించుకోవాలని, మీ సేవా కేంద్రాల్లో వేలాది రూపాయలు చెల్లించి తప్పుల సవరణ నిమిత్తం ధరణి పోర్టల్‌ను ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ మ్యాడ్ రూల్స్‌లో ధరఖాస్తులు చేసుకున్నప్పటికి సమస్యలు మాత్రం తీయడం లేదు. ఈ సమస్య రోజు రోజుకు జెట్టిమవుతుందే తప్ప శాశ్వత పరిష్కారం వైపు నిర్ధిష్టమైన అడుగులు సంబంధిత అధికారులు వేయలేకపోతున్నారు. వాస్తవంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 8,20,651 ఎకరాల విస్తీర్ణం ఉండాల్సి ఉండగా ప్రస్తుతం 8,16,500ల ఎకరాలు మాత్రమే ధరణి పోర్టల్‌లో రైతుల వారీగా భూముల వివరాలు వెల్లడవుతున్నాయి. ఇందులో 4,149 ఎకరాల విస్తీర్ణం ఉండాల్సిన విస్తీర్ణం కన్నా తక్కువ ఉన్నట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నప్పటికి క్షేత్రస్థాయిలో అనేక సర్వే నెంబర్‌లలో ఉండాల్సిన భూముల కన్నా భారీ వ్యత్యాసం పొందుపరచడంతో భూ సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. వాస్తవంగా యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని గుండాల, అడ్డగూడూరు, భువనగిరి, మోత్కూరు, ఆత్మకూరు, రామన్నపేట, వలిగొండ, రాజాపేట, యాదగిరిగుట్ట, తుర్కపల్లి, తదితర మండలాల్లో సర్వే నెంబర్‌లలో ఉండాల్సిన విస్తీర్ణానికి అదనంగా రెవెన్యూ శాఖ సిబ్బంది పొందుపరచడంతో భూముల సమస్యలను పరిష్కరించడానికి క్షేత్రస్థాయి అధికారులు కుస్తీ పడుతున్నారే తప్ప సమస్యలను పరిష్కరించలేకపోతున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాకేంద్రంగా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భూ సమస్యలను పరిష్కరించాలంటూ అనేక మంది అన్నదాతలు ఉన్నతాధికారుల ముందు తమ గోడు వెల్లబోసుకుంటున్న సంగతులు కోకొల్లలుగా ఉన్నాయి. ఇదిలా ఉండగా భువనగిరి రెవెన్యూ డివిజన్ పరిధిలో 5,16,514 ఎకరాల విస్తీర్ణం ఉండాల్సి ఉండగా ... ప్రస్తుతం 5,13,469 ఎకరాలు, చౌటుప్పల్ రెవెన్యూ డివిజన్ పరిధిలో 3,04,136 ఎకరాల విస్తీర్ణం ఉండాల్సి ఉండగా .. ప్రస్తుతం 3,03,030 ఎకరాల విస్తీర్ణంలో గల రైతుల వివరాలను మాత్రమే ధరణి పోర్టల్‌లో దర్శనమిస్తున్నాయి. వాస్తవంగా 1956లో జరిగిన రీసర్వే సెటిల్‌మెంట్ రిజిష్టర్ (ఆర్ఎస్ఆర్) రెవెన్యూ శాఖ రూపొందించింది. 2017 సెప్టెంబర్‌లో చేపట్టిన ఎల్ఆర్యూపీలో అనేక అక్రమాలు చోటుచేసుకోవడంతో అనేక సర్వే నెంబర్‌లలో ఉండాల్సిన భూమి కన్నా అధిక మొత్తంలో ఆ సర్వే నెంబర్‌లో సంబంధం లేని రైతుల వివరాలను పొందు పరిచి దర్జాగా పట్టదారు పాస్‌పుస్తకాలను జారీ చేసిన సంఘటనలు సైతం లేకపోలేదు. సదరు భూములకు సంబంధం లేని రైతులు దర్జాగా పట్టదారు పాస్‌పుస్తకాలను బ్యాంకుల్లో తాకట్టు పెట్టి లక్షల రూపాయలను రుణాలు పొందిన సంఘటనలు సైతం లేకపోలేదు. వాస్తవంగా రెవెన్యూ రికార్డుల ప్రకారం తనకు చెందాల్సిన భూములను ధరణి పోర్టల్‌లో నమోదు చేయాలంటూ ఆరేండ్లుగా రెవెన్యూ కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్న కర్షకుల కన్నీళ్లు మాత్రం తుడిచే నాధుడే కరువయ్యారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి 1956లో రూపొందించిన రీసర్వే సెటిల్‌మెంట్ రిజిష్టర్ మేరకు భూ ప్రక్షాళన రికార్డులను చేపట్టి క్షేత్రస్థాయిలో నిజమైన రైతులకు చెందాల్సిన భూముల రికార్డులను ఏ మేరకు సరి చేస్తారో వేచి చూడాల్సిందే. కాగా జూన్ 10, 2024 నుంచి ఫిబ్రవరి 17 2020 మధ్య కాలంలో జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో 900ల ధరఖాస్తులు అందుతే అందులో అత్యధికంగా భూ సమస్యలకు సంబంధించినవే కావడం గమనార్హం.

# బోనం కుండల్లో పొంగించిన పాలు

*ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)*

మోదటి పేజి తరువాయి:. కోరిన కోరికలు తీరాలని వేడుకుంటున్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా అధికార యంత్రాంగము ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా పారిశుద్ధ్య విషయంలో ప్రత్యేక దృష్టి సారించారు. సూర్యాపేట మున్సిపల్ అధికారులు ఎక్కడ కూడా పారిశుద్ధ్య సమస్య తలెత్తకుండా షిఫ్టులవారీగా సిబ్బందిని ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పారిశుధ్య నివారణ చర్యలు చేపట్టారు. నాలుగవ రోజైన బుధవారం నెలవారం కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా భక్తశ్రద్ధలతో నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో కన్నుల విందుగా తిలకించారు. కేసారం నుండి పాలు తెచ్చి రెండు కొత్త బోనం కొండల్లో పొంగించారు. ఆ తర్వాత మున్న వారి గొర్రెను బలి ఇచ్చారు. అనంతరం బైక్ ఆన్ లు బక్కులు కథలు చెప్పి నెలవారం కార్యక్రమంతో పూర్తి చేశారు. బలి ఇచ్చిన గొర్రెను బై కాన్స్కు సగం మెంతబోయిన వారికి సగం ఇస్తారు. ఆ తర్వాత ఆయా వంశీయులు మాంసాన్ని వండుకొని తినటం ఆనవాయితీ. ఈ విధంగా నెలవారం కార్యక్రమం ముగించారు. భక్తులు ఎంతో ఆసక్తితో సంతోషంతో నెలవారం కార్యక్రమాన్ని తిలకించారు. స్వామి వారి కృపకు పాత్రులయ్యారు. రాష్ట్ర రోడ్లు అండ్ భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి బుధవారం పెద్దగట్టు జాతరను సందర్శించారు. నెలవారం కార్యక్రమాన్ని తిలకించారు. ప్రత్యేక పూజలు పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు అయ్యారు. రాష్ట్ర ప్రభుత్వము జాతరల నిర్వహణకి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. లింగమంతుల జాతరకు ఐదు కోట్లు మంజూరు చేసిన విషయాన్ని కోమటిరెడ్డి గుర్తు చేశారు. అదేవిధంగా పెద్దగట్టు జాతర సరళి ని మల్టీ జోన్ 2 ఐ జి సత్యనారాయణ పరిశీలించారు. ఎస్పి సంప్రీత్ సింగ్ తో కలిసి ఆయన జాతరను సందర్శించి విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందిని అభినందించారు. సీసీటీవీ కెమెరాలు కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ నుండి జాతరను పరిశీలించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాటుచేసిన సౌకర్యాలను ఐజి కి వివరించారు. పోలీస్ కంట్రోల్ రూమ్ హెల్ప్ లైన్ సెంటర్ షీ టీమ్స్ వాహనాల మళ్లింపు పార్కింగ్ తదితర అంశాలను ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐజి సత్యనారాయణకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఐజి మాట్లాడుతూ రాష్ట్రంలో రెండవ అతిపెద్ద జాతరైన దురాజ్పల్లి జాతరను జిల్లా పోలీస్ శాఖ విజయవంతంగా నిర్వహిస్తుందన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం పట్ల పోలీస్ సిబ్బందిని ఆయన అభినందించారు. జాతీయ రహదారిపై ఎక్కడ ట్రాఫిక్ జామ్ అవ్వలేదని పేర్కొన్నారు. భక్తుల సౌకర్యం నిమిత్తం ఏర్పాటుచేసిన ట్రాఫిక్ పాయింట్స్ క్యూ లైన్లు ప్రజలు వాహనదారులు సద్వినియోగం చేసుకొని పోలీస్ శాఖకు సహకరించారు అన్నారు. అనంతరం దైవ దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు ఐజి పాల్గొన్నారు. ఐజి, జిల్లా ఎస్పిని ఆలయ కమిటీ ఘనంగా సన్మానించి పెద్దగట్టు జాతర జ్ఞాపికను అందజేశారు. నాలుగవ రోజు కూడా జాతర ప్రశాంతంగా జరిగింది.

# దండుమల్కాపురం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం తండ్రి కొడుకు ఇద్దరు మృతి.. మరో ముగ్గురికి తీవ్ర గాయాలు

*చౌటుప్పల్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త*

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామ శివారులో హైద్రాబాద్-విజయవాడ ప్రధాన జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. హైద్రాబాద్ నుంచి విజయవాడ నుంచి హైద్రాబాద్‌కు వెళ్తున్న కారు అతి వేగంగా డివైడర్‌ను ఢీకుని అదే సమయంలో హైద్రాబాద్ నుంచి సూర్యాపేట చౌటుప్పల్ వైపు వస్తున్న మరో కారును ఎదురుగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో సూర్యాపేట జిల్లాకు చెందిన సాయికుమార్(33), తన భార్య, ఐదు నెలల కుమారుడితో సూర్యాపేటకు వెళ్తున్నారు. అదే సమయంలో విజయవాడ నుంచి హైద్రాబాద్ వైపు వెళ్తున్న కారు అతి వేగంగా వచ్చి ప్రమాదవశాత్తు రోడ్డు డివైడర్‌కు ఢీకుని హైద్రాబాద్ నుంచి సూర్యాపేట వైపు వెళ్తున్న సాయికుమార్ కారును అతి వేగంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో సాయికుమార్‌తో పాటు అతడి ఐదు నెలల కుమారుడు వీరాన్ష్‌లు తీవ్ర గాయాలకు గురై ప్రమాద స్థలంలోనే మృతి చెందాదు. మృతుడి భార్యకు తీవ్ర గాయాలకు గురైంది. భర్త, కొడుకు మృతి చెందిన విషయాన్ని జీర్ణించుకలేక ఆమె కన్నీరు మున్నీరై విలపిస్తున్న తీరును ప్రతి ఒక్కరికి కంటతడి పెట్టించింది. ఢీ కొట్టిన కారులో ఇద్దరు ప్రయాణికులు ఉండగా వారికి సైతం తీవ్ర గాయాలకు గురయ్యారు. మృతదేహాలను చౌటుప్పల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. తీవ్ర గాయాలకు గురైన క్షతగాత్రులను చికిత్స నిమిత్తం కామినేని ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు ఇన్స్‌పెక్టర్ మన్మదకుమార్ తెలిపారు.




# వంగమర్తి, ఇటుకల పహాడ్ ఇసుక రీచ్ లనుండి సరఫరా చేసే ఇసుక పై పూర్తి నిఘా ఉంచాలి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త ఫిబ్రవరి 19*

బుధవారం ఆమె జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మైనింగ్ ,తదితర శాఖల అధికారులతో కలిసి శాలిగౌరారం మండలం, వంగమర్తి, ఇటుకల పహాడ్ ఇసుక రీచ్ ల వద్ద ఇసుక తవ్వే ప్రాంతాలను తనిఖీ చేశారు. కాగా వంగమర్తి ,ఇటుకలపహాడ్ రీచ్ ల వద్ద ఇసుక తవ్వే ప్రాంతాలలో ఇదివరకే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడమే కాకుండా, వే బ్రిడ్జి, ఇసుకను లోడ్ చేసే చోట సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. అయితే రాత్రి సమయాల్లో కూడా స్పష్టంగా కనిపించే సామర్థం కలిగిన సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటివరకు వంగమర్తి ఇసుక రీచ్ నుండి తీసిన ఇసుక



పరిమాణం వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు .కాగా ఈ సంవత్సరం వంగమర్తి ఇసుక రీచ్ నుండి లక్ష 16 వేల మెట్రిక్ టన్నుల ఇసుకను తీసినట్లు అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఇసుక అక్రమ రవాణా కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలని, ఇసుక సరఫరాను ఎప్పటికప్పుడు జాగ్రత్తగా పరిశీలిస్తూ ఉండాలని చెప్పారు .ఎట్టి పరిస్థితులలో పరిమితికి మించి లోడును తీసుకువెళ్లకూడదని, అన్ని అంశాలకు రికార్డులు, రిజిస్టర్లు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఇటీవల ఎస్పీ ఆదేశాల మేరకు వంగమర్తి ఇసుక రీచ్ వద్ద 24 గంటలు తనిఖీ చేసే విధంగా పోలీస్ అవుట్ పోస్టును ఏర్పాటు చేయడం జరిగింది ఈ విషయాలన్నీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం చేస్తున్నది, లేనిధి పరిశీలించే నిమిత్తం జిల్లా కలెక్టర్, ఎస్పీ ,మైనింగ్ అధికారులు సందర్శించారు. కాగా జిల్లాలో వంగమర్తి తో పాటు, ఇంకా 24 ఇసుక రీచ్ లు ఉన్న విషయం తెలిసిందే .వీటి ద్వారా ప్రభుత్వ పనులకు ముఖ్యంగా ఇరిగేషన్, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, తదితర శాఖలకు ఎంత ఇసుక అవసరం ఉందో దానికి సంబంధించిన విధివిధానాల రూపకల్పన విషయమై గురువారం సమావేశం ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ వంగమర్తి ఇసుక రీచ్ నుండి ఇసుక అక్రమంగా రవాణా కాకుండా తీసుకుంటున్న చర్యలలో భాగంగా పోలీస్ అవుట్ పోస్టు ఏర్పాటు, తదితర విషయాలను జిల్లా కలెక్టర్ కు వివరించారు. భూగర్భ జల వనరుల శా ఖ సహాయ సంచాలకులు జాకబ్,ఆర్ డి ఓ వై.అశోక్ రెడ్డి, తదితరులు ఉన్నారు .

# ఛత్రపతి శివాజీ ఆశయాలను కొనసాగిద్దాం

*చిట్యాల రూరల్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :*

మరాఠ సామ్రాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ మహరాజ్ 395వ జయంతిని పురస్కరించుకుని చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో బుధవారం శ్రీరామ్ యువసేన ఆధ్వర్యంలో శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామస్తులకు మిఠాయిలు పంపిణీ చేశారు. అంతకుముందు స్థానిక ఆలయంలో ఛత్రపతి శివాజీ పేరున అర్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ ధైర్యానికి, ధీరత్వానికి మరో పేరు శివాజీ అని పలువురు పేర్కొన్నారు. సమాజ హితం కోసం పని చేసిన శివాజీ మహరాజ్ ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని, ఆయన ఆశయాలను కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల యువజన నాయకులు, శ్రీరామ్ యువసేన నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# ఉత్సవాలు సంప్రదాయాలకు ప్రతీక: ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి

***హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 19:***

జాతర ఉత్సవాలు సంప్రదాయాలకు ప్రతీక అని సాగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. బుధవారం అనుముల మండలం పేరూరు గ్రామంలోని స్వయంభు సోమేశ్వర స్వామి ఆలయ మహాశివరాత్రి ఉత్సవాల పోస్టర్ ను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలుగా విరాజిల్లుతున్నాయని, వ్యక్తులు క్రమశిక్షణగా జీవించడానికి దోహదపడుతున్నాయని అన్నారు. ఈనెల 26వ తేదీ నుంచి మార్చి 1వ తేదీ వరకు జాతర మహోత్సవాలను నిర్వహించనున్నట్లు, 26వ తేదీన శివరాత్రి జాగరణ, 27వ తేదీన స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవం, మధ్యాహ్నం మహా అన్నదాన కార్యక్రమం, 28వ తేదీన అగ్నిగుండాలు, దీపోత్సవం, ఆర్కెస్ట్రా, పవళింపు సేవ, తీర్థ ప్రసాద వితరణ, మార్చి 1వ తేదీన అశ్వవాహన సేవా, అగ్నిగుండాలు కార్యక్రమాలతో పాటు 26, 27, 28 తేదీలలో జిల్లా గ్రామీణ స్థాయి పురుషుల కబడ్డీ పోటీలు



నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ రిక్కల కొండారెడ్డి తెలిపారు. జాతర మహోత్సవానికి పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ చంద్రశేఖర్, నాయకులు కుందూరు వెంకటరెడ్డి, గాని రాజ రమేష్ యాదవ్, ఎడవల్లి రాంబాబు, శ్రీను, దుండిగల నరసింహ, సైదాచారి తదితరులు పాల్గొన్నారు.

# స్వశక్తితో మరాట సామ్రాజ్యాన్ని స్థాపించిన మహనీయుడు శివాజీ

***హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 19:***



స్వశక్తితో మారాట సామ్రాజ్యాన్ని స్థాపించిన మహనీయుడు ఛత్రపతి శివాజీ అని హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి ఆర్య క్షత్రియ సంఘం అధ్యక్షులు ముజ్జ శ్రీహరిలు అన్నారు. బుధవారం ఛత్రపతి శివాజీ మహారాజ్ 395 వ జయంతి కార్యక్రమాన్ని ఆర్యక్షత్రియ సంఘం, ఛత్రపతి శివాజీ యూత్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో హాలియా లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ విగ్రహానికి పూల మాలలు వేసి పాలాభిషేకం చేసి అనంతరం పట్టణ పుర వీదుల్లో శోభయాత్ర ఘనంగా నిర్వహించారు. కార్య క్రమంలోఆర్య క్షత్రియ సంఘం అధ్యక్షులు ముజ్జ శివరామయ్య, ఛత్రపతి శివాజీ యూత్ అధ్యక్షులు చిందే లక్ష్మణ్ రావు, గౌరవ అధ్యక్షులు గాయకవాడ శివన్నారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కుందూరు వెంకట్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు వెంపటి శ్రీనివాస్ టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు వద్దే సతీష్ రెడ్డి, బందిలి పెద సైదులు, మురళి అయ్యగారు మాజీ కౌన్సిలర్ వర్ర వెంకట్ రెడ్డి, ఆర్యక్షత్రియ సంఘం నాయకులు కాశే పెద మాలకొండయ్య, సీతారాంబాబు, కాశే నారాయణ, ముజ్జే నారాయణ, చిందే గోవిందు, ముజ్జ కొండల్ రావు, చిందే వెంకటేశ్వర్లు, కాశే నవీన్, జజం పరమేశ్వరరావు, ముజ్జ రవి, ముజ్జ బాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి తెలుగు రాష్టాల స్థాయి ఎడ్ల బండ లాగుట పోటీలు

**హొట్ట హాసంగా ప్రారంభించిన గ్రామస్తులు, కమిటీ సభ్యులు**

**తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 19:** మండల పరిధిలోని కృష్ణపట్టే నాయకుని తండాలో బుధవారం ముత్యాలమ్మ జాతర సందర్భంగా గ్రామస్తులు కమిటీ సభ్యులు అట్టహాసంగా ఉమ్మడి తెలుగు రాష్ట్రస్థాయి ఎడ్ల బండ లాగుట పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ యువజన కాంగ్రెస్ నాయకులు మేరావత్ ముని నాయక్ మాట్లాడుతూ ఎంతోచరిత్ర కలిగిన నాయకుని తండాలో ఉత్సవాలను జరుపుకోవడం దైవ సంకల్ప మన్నారు. ఎడ్ల పందాలకు నల్గొండ, సూర్యాపేట, పల్నాడు, గుంటూరు, ప్రకాశం జిల్లాల నుంచి 8 జతల ఎడ్లు పందాలలో పాల్గొన్నాయని తెలిపారు.ఈ పందాలలో మొదటి బహుమతి 30,000 దాతలు నాయకుని తండా ప్రభుత్వ ఉద్యోగులు,రెండవ బహుమతి 25,000 లు దాతలు మేరావత్ బిచ్చలు, మేరావత్ మోతిలాలు, మూడవ బహుమతి 20,000



లు దాత యువజన కాంగ్రెస్ నాయకులు మేరావత్ మునినాయక్, నాలుగవ బహుమతి 10,000 దాతలు గ్రామ ఉద్యోగులు,ఐదవ బహుమతి 5000 లు మేరావత్ బిచ్చాలు,మోతీలాలు సహకరించడం ఎంతో అభినంద నీయమని అన్నారు.ఎడ్ల పందాల పోటీదారులు తగు జాగ్రత్తలు వహిస్తూ పోటీల్లో పాల్గొని విజేతలుగా గెలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ప్రభుదాస్,బాల, బానుచందర్,బాను నాగేందర్, హరి, రమేష్, నరసింహ, రమేష్, బాలు, రంగాప్రభ, కుర్రలాలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్ పార్టీ : మాజీ ఎమ్మెల్యే భగత్

**హాలియా, ప్రభాత వార్త, ఫిబ్రవరి 19:** బిఆర్ఎస్ సభ్యత్వం ఉన్న ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. బుధవారం అనుముల మండలం పంగవానికుంటకు చెందిన బైరు చెన్నయ్య ప్రమాదవశాత్తు మృతి చెందడంతో వీరికి బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉండడంతో ప్రమాద బీమా కింద రెండు లక్షల రూపాయలు చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మాటా ్లడుతూ కేసీఆర్ పార్టీలో పని చేసే ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉండేందుకు ఈ బీమా సదుపాయం కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీఎంపీటీసీలుఉర్లకొండ వెంకటయ్య , మలిగిరెడ్డి వెంకట్ నారాయణరెడ్డి, మల్లిరెడ్డి రామిరెడ్డి, పిట్టల సైదులు, సురభి రాంబాబు, శ్రీనివాసరెడ్డి, పంగ లక్ష్మణ్ యాదవ్, గార్లపాటి ఎల్లయ్య,నీలం ఆంజ నేయులు, నాశనబోయిన వెంకటయ్య, నీలం సైదులు, నరేష్, ఇదయ, బాలునాయక్, రాందాసు, సైదిరాజు, నరేష్, శంకర్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# ఆలయ నిర్మాణానికి దాతల విరాళాలు

***నార్కట్‌పల్లి, ప్రభాతవార్త ఫిబ్రవరి 19***

మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించ బడుతున్న శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన పలువురు ముందుకు వచ్చి విరాళాలను అందజేస్తున్నారు.గ్రామానికి చెందిన రేగట్టే కృష్ణా రెడ్డి (డీలర్ ) 5,116 రూపాయలు, రేగట్టే ఉపేందర్ రెడ్డి 5,116 రూపాయలు, బత్తుల అనంత రెడ్డి 10,000 రూపాయలు, పగిడిమర్రి రత్నమ్మ 5000 రూపాయలు,కంకణాల రాజ్ కుమార్ రెడ్డి 2116 రూపాయలు,పొడిశెట్టి శంకర్ ఆలయ నిర్మాణానికి ఒక ట్రాక్టర్ (ట్రిప్పు ఇటుకలు)ఇస్తానని మాట ఇవ్వగా, సోమా వెంకటేశ్వర్లు 5,116 రూపాయల విరాళంలను ఆలయ నిర్మాణ కమిటి సభ్యులకు అందచేశారు.దాతలు ముందుకు వచ్చి ఆలయ నిర్మాణానికి సహకరించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ దాతలు మరింతగా ముందుకు వచ్చి తమ ఆర్థిక హార్థిక సహాయ సహకారాలను అందించాలని ఆయన నిర్మాణ కమిటి సభ్యులు కోరారు.



# నగదు చోరీ

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 19:** బైకు ముందు కవర్లో పెట్టిన రెండు లక్షల రూపాయల నగదు చోరీ చేసిన సంఘటన బుధవారం హాలియా మున్సిపాలిటీలోని దేవరకొండ రోడ్డు వెంకటేశ్వర ఫర్టిలైజర్ షాప్ వద్ద చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పెద్దవూర మండలం తెప్పలమడుగు గ్రామానికి చెందిన కొండల్ హాలియాలోని ఎస్ బి ఐ బ్యాంకు లో 2 లక్షల రూపాయల నగదు డ్రా చేసుకొని బైక్ ట్యాంక్ కవర్లో పెట్టుకొని దేవరకొండ రోడ్డులోని వెంకటేశ్వర ఫెర్టిలైజర్ షాప్ వద్దకు వెళ్లి వచ్చేసరికి గుర్తుతెలియని వ్యక్తులు నగదును చోరీ చేసినట్లు తెలిపారు. సీసీ ఫుటేజ్ లను పరిశీలించగా రెడ్ కలర్ పల్సర్ బైక్ పై ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి నగదును చోరీ చేసి సాగర్ వైపు పారిపోయినట్లు పేర్కొన్నారు. బాధితుడు కొండలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సతీష్ రెడ్డి తెలిపారు.

# జిల్లా సబ్ జూనియర్ బాల బాలికల కబడ్డీ జట్టు ఎంపిక

**హాలియా, ప్రభాత వార్త, ఫిబ్రవరి 19:** నల్గొండ జిల్లా సబ్ జూనియర్ బాలబాలికల కబడ్డీ జట్టును ఎంపిక చేసినట్లు కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు భూలోకరావు, కర్తయ్యలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బాలికల జట్టులో ఎండి అప్సా అలీ నగర్, సాయి అభిజ్ఞ తిరుమలగిరి, సంతోషి నలగొండ, మల్లేశ్వరి చింతపల్లి, ఉద్భావన దేవర కొండ,చందన మల్లెపల్లి,అనూశ్న హాలియా, సిరివెన్నెల అనుముల, జిగ్నేషా ఉట్లపల్లి, వర్షిత వెల్మగూడం, నిహారిక పులిచర్ల, అక్షయ యాదగిరి పల్లి లు ఎంపిక కాగా వీరికి కోచ్గా బి పరమేష్ మేనేజర్ గా ఎస్.కె ఆయేషాలు వ్యవహరించనున్నారు. అదే విధంగా బాలుర జట్టులో టి.కార్తీక్ అనుముల, కార్తీక్ కుర్మేడు,పవన్ హాలియా, నితిన్ చెరుకుపల్లి ,శివ కుర్మేడు, శివ బసిరెడ్డిపల్లి, మనోజ్ నాగార్జున పేట, దేవరాజ్ బీసీ స్కూల్ సాగర్, మణికంఠ ఇబ్రహీంపేట, నిఖిల్ చెరుకుపల్లి లు ఎంపిక కాగా వీరికి కోచ్ గా రాము, మేనేజర్ గా ఏ చంద్రశేఖర్లు వ్యవహరించనున్నట్లు ఎంపికైన క్రీడా కారులు ఈనెల20వ తేదీ నుంచి 23 వరకు వికారాబాద్ జిల్లా కేంద్రంలో జరగనున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలోపాల్గొననున్నట్లు తెలిపారు.

# హిందు వాహిని ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**నార్కట్‌పల్లి,ప్రభాతవార్త ఫిబ్రవరి 19** ఛత్రపతి శివాజీ తల్లి అతనికి పుట్టిన భూమి పైన, ప్రజల పైన ప్రేమ కలుగునట్లు విద్యాబుద్ధులు నేర్పింది. చిన్నప్పటినుండి భారత రామాయణ మహాభారత బలి చక్రవర్తి గాథలు చెప్పి వీర లక్షణాలు మొలకింప చేసింది. పరమత సహనం, స్త్రీల పట్ల గౌరవం తన తల్లివద్దనే నేర్చుకున్నాడు. తన తండ్రి పొందిన పరాజయాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి అనతి కాలంలో శివాజీ యుద్ధ తంత్రాలలో నిష్ణాతుడయ్యాడు. సకల విద్యలు తెలుసుకొన్న శివాజీ మరాఠా హిందూసామ్రాజ్యస్థాపనే లక్ష్యంగా తన వ్యూహాలు మొదలు పెట్టాడు.17 ఏళ్ళ వయసులో శివాజీ మొట్టమొదటి యుద్ధం చేసి బిజాపూర్ సామ్రాజ్యానికి చెందిన తోర్నా కోటను సొంతం చేసుకున్నాడు.ఇలా దాదాపు 27 ఏళ్ళ పాటు అలుపురగని యుద్ధాలు చేస్తూ అతి పెద్ద మరాఠా హిందూ సామ్రాజ్యాన్ని స్థాపించి మొఘలులకు నిద్రలేకుండా చేసిన వీర శివాజీ మన అందరికీ ఆదర్శప్రాయుడని కొనియాడారు హిందూ వాహిని సభ్యులు.బుధవారం హిందు వాహిని ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజు జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నార్కట్పల్లి పట్టణ లోని బస్టాండ్ నుండి మునుగోడు రోడ్డు అమ్మనబోల్ రోడ్డు వరకు ర్యాలీని హిందూ వాహిని జిల్లా వైస్ ప్రెసిడెంట్ గండికోట రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెడబోయిన శ్రీనివాస్, కన్నబోయిన నరసింహ, మునుకుంట్ల గణేష్, పాల్వాయి భాస్కరరావు, నోముల రాజు, పుల్లెంల మహేష్, వడ్డగోని రామలింగం, పాలకూరి రమేష్ ,పుల్లంల వెంకట్ ,పామనగుండ్ల శివ, సిగ స్వామి, బుల్లెట్ రామలింగం తదితరులు పాల్గొన్నారు.

## సర్టిఫికెట్స్ పోయినవి

నా పేరు చెన్ను వెంకటనారాయణ రెడ్డి సన్ ఆఫ్ గంగారెడ్డి గంగారెడ్డి నగర్ హాలియా అనుముల మండలం నల్గొండ జిల్లా, నా యొక్క పదవ తరగతి 1986 ఏప్రిల్ బ్యాచ్ మెమో స్టడీ కండక్ట సర్టిఫికెట్స్ టి సి పోయినవి దొరికిన వారు ఈ క్రింది నెంబర్ కు తెలియపరచగలరు.

**చెన్ను వెంకటనారాయణ రెడ్డి**

**ఫోన్ నెంబర్ 98 66 53 39 13**

**సర్టిఫికెట్ నెంబర్ 360 764**

# పట్టణంలో పాఠశాలల మధ్య భాగస్వామ్యం, సమన్వయం ఉండాలి



**కోదాడ ,ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:**

పట్టణంలోని పాఠశాలల మధ్య భాగస్వామ్యము సమన్వయం ఉండాలని కోదాడ ఎంఈఓ సలీం షరీఫ్ పేర్కొన్నారు. విన్నింగ్ ఆఫ్ స్కూల్స్ కార్యక్రమంలో భాగంగా స్థానిక బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థినులు బుధవారం స్థానిక తెలంగాణ మైనారిటీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఉన్న పాఠశాలలో సందర్శన భాగస్వామ్యం సమన్వయం పునర్వ్యవస్థీకరణ వ్యూహంలో భాగమే ట్వి న్నింగ్ ఆఫ్ స్కూల్స్ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం అన్నారు. ఆయా పాఠశాలల్లో విద్యా విధానం, తరగతి గదులు, బోధనా పద్ధతులు, విద్యాసామర్థ్యాలు, పాఠశాలలో ఉన్న మౌలిక సదుపాయాలు, లైబ్రరీ ,సైన్స్ ల్యాబ్, ఆట స్థలము, విద్యార్థుల ప్రవర్తన, క్రమశిక్షణ, విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు, ప్రత్యేకతలను ప్రత్యక్షంగా సందర్శించి, విద్యార్థులు ఉపాధ్యాయులతో ఇంటరాక్షన్ ద్వారా తెలుసుకోవడం ఉపయోగకరమైన కార్యక్రమమన్నాడు. పాఠశాలలో విద్యాపరమైన మెరుగైన పరిస్థితులను తెలుసుకొని తమ పాఠశాలలో ఆచరించడానికి అనుకూలంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వహణ ద్వారా పాఠశాలల పునర్వ్యవస్థీకరణ కోసం మెరుగైన విధానాలు రూపకల్పనకు దారితీస్తుందని అభిప్రాయపడినారు. బాయ్స్ హై స్కూల్ విద్యార్థులు తెలంగాణ మైనారిటీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించి అక్కడ విద్యార్థుల క్రమశిక్షణ, ప్రవర్తన, లైబ్రరీ నిర్వహణ, సైన్స్ ప్రయోగశాలలు, భోజన వసతి గదులు పరిశుభ్రత, ఆంగ్ల భాష పట్ల విద్యార్థులకు ఉన్న అవగాహన తదితర విషయాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం నిర్వహణలో టి జి ఎంఆర్ఎస్ బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. మాధురి బాయ్స్ హై స్కూల్ ఉపాధ్యాయులు పద్మావతి, పద్మ, సరిత, బడుగుల సైదులు, బాలస్వామి, విద్యార్థినిలు పాల్గొన్నారు.




## పదవీకాలం పెంపు హర్షనీయం

**నడిగూడెం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల పదవీ కాలము మరో ఆరు నెలల పాటు పెంచటం హర్ష నీయమని పలువురు చైర్మన్లు అంటున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఎన్నికలు జరిగే అవకాశం లేనందున పదవీకాలం పొడిగించడమే సమంజసం అన్నారు. గ్రామపంచాయతీ మండల పరిషత్ జిల్లా పరిషత్ మున్సిపాలిటీల పదవీ కాలము ముగిసినప్పటికీ ఎన్నికలు నిర్వహించడం లేదని ఈ క్రమం లో సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించడం ఇబ్బందికరమైనందున పదవీకాలం పొడిగించడం సరైన పలువురు చైర్మన్లు అంటున్నారు. ఉన్న పాలకవర్గాలు రైతుల సంక్షేమానికి కృషి చేసే అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వం నిర్ణయం హర్షనీయమన్నారు.

## డిగ్రీ లెక్చరర్ల ప్రచారం

**నడిగూడెం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** మండలంలోని జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు వార్షిక పరీక్షల అనంతరం వచ్చే విద్యా సంవత్సరం కోదాడ కె.ఆర్ డిగ్రీ కళాశాలలో చేరాలని కోరుతూ లెక్చరర్లు బుధవారం మండలంలోని మోడల్ స్కూల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల గురుకుల కళాశాల లో ప్రచార నిర్వహించారు. కళాశాలలో అమలు చేస్తున్న కోర్సులను వివరించారు. కోర్సుల్లో చేరితే కలిగే ప్రయోజనాలను తెలియ జేశారు. ఎంతో చరిత్ర కలిగిన కె ఆర్ ఆర్ జూనియర్ కళాశాల లో ప్రవేశపెట్టి అమలు చేస్తున్న కోర్సులను సద్వినియోగం చేసుకోవాలని లెక్చరర్లు కోరారు. కరపత్రాలను పంపిణీ చేశారు. కరపత్రాల్లో గడిచిన విద్యా సంవత్సరంలో సాధించిన ఫలితాలు కోర్సుల వివరాలు తదితర అంశాలను పొందుపరిచారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు పాల్గొన్నారు.

# మునగాల మండలం యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీల ఎన్నిక



**మునగాల ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

మునగాల మండలంలోని గణపవరం, కొక్కిరేణి, తిమ్మారెడ్డి గూడెం, గ్రామాలలో పార్టీ బాధ్యుల ఆధ్వర్యంలో యూత్ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యూత్ మండల పార్టీ అధ్యక్షుడు తక్కెళ్ళ పాటి సాయి మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గ్రామాల్లో యూత్ కమిటీల ఎన్నిక నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో భాగంగా గ్రామ గ్రామాన యూత్ ను ఐక్యత కోసం అధ్యక్ష కార్యదర్శులు నియమితులు చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ పార్టీ నిర్ణయానుసారం గ్రామాల్లో నడుచుకోవాలి అన్నారు. గణపవరం యూత్ అధ్యక్షుడిగా మేడం దుర్గాప్రసాద్, కార్యదర్శిగా పచ్చిపాల నాగరాజు కొక్కిరేణి యూత్ అధ్యక్షుడిగా పిల్లి నరేష్ కార్యదర్శిగా కామల్ల పవన్ తిమ్మారెడ్డి గూడెం యూత్ అధ్యక్షుడిగా కోచర్ల భారత్ బాబు, కార్య దర్శిగా తిమ్మారెడ్డి మధుసూదన్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్య క్రమానికి మునగాల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తక్కెలపాటి సాయి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర యూత్ కమిటీ పిలుపుమేరకు స్థానిక శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డి గారి ఆదేశాను సారం, మండల పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి సూచనల మేరకు మండలంలోని ప్రతి గ్రామంలో యువజన కమిటీలను నియమించ నున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల్లో సమర్థవంతంగా అమలు జరిగేలా చూసుకోవాలన్నారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కొప్పుల .జైపాల్ రెడ్డి మండల పార్టీ ఉపాధ్యక్షుడు అమరబోయిన మట్టయ్య, కాలే సామెల్, కాంగ్రెస్ ఫర్టీ సీనియర్ నాయకులు పోటు అశోక్, పిఎసిఎస్ డైరెక్టర్ పచ్చిపాల శ్రీను, బూసిపల్లి శ్రీనివాస్ రెడ్డి, సూరేపల్లి రమేష్ వజన నాయకులు షేక్ పాషా, మునగలేటి వీరబాబు, పచ్చిపాల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**కోదాడ, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా బుధవారం పట్టణంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని చత్రపతి శివాజీ చిత్రపటాలతో పట్టణంలో నాగు బండి రామ్మూర్తి నగర్ నుంచి ఖమ్మం క్రాస్ రోడ్ వరకు భారీ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక బస్టాండ్ వద్ద ఉన్న చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ శివాజీ ధైర్యం, వీరోచిత పోరాటం, త్యాగాన్ని భారత జాతి మరువదని, ఆయన స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకొని ఆయన చూపిన బాటలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ పట్టణ అధ్యక్షులు బసవోజు విజయ్,రచ్చ సతీష్, గణేష్ యాద నవీన్,తడక మల్ల ఉదయ్, రౌతు కళ్యాణ్, శ్రీహరి,వంశీకృష్ణ, అశోక్, గణేష్, కాళీ,బిజెపి నాయకులు కనగాల నారాయణ, నూనె సులోచన, బొలిశెట్టి కృష్ణయ్య, అక్కిరాజు యశ్వంత్, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ నిర్ణయం చారిత్రాత్మకం

**కోదాడ, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణ చేయాలంటూ గత 30 సంవత్సరాలుగా అరుపెరగని పోరాటం చేస్తున్న మాదిగలను గుర్తించి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు అనుకూలంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వర్గీకరణ అమలు చేసి మాదిగ జాతిలో వెలుగులు నింపిందని ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతా బాబు మాదిగ తెలిపారు. వర్గీకరణ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం జిల్లా మంత్రి, కమిషన్ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఫ్లెక్సీ కి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్గీకరణ పేరిట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓటు బ్యాంకు రాజకీయాలు చేయకుండా సామాజిక స్ఫూర్తితో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన ఎస్సీ రిజర్వేషన్లు అన్ని కులాలకు అందించాలని ఆలోచించి మాదిగ మాదిగ ఉప కులాలకు మేలు జరిగేలా ప్రభుత్వం వర్గీకరణ చేసి చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందన్నారు. మాదిగలు కాంగ్రెస్ పార్టీకి ఎల్లవేళలా రుణపడి ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ ఇన్చార్జి బాణాల అబ్రహం, జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి స్వామి, సీనియర్ నాయకులు ఏర్పుల శ్రావణ్, నియోజకవర్గ నాయకులు పిడమర్తి బాబురావు, సోమ పంగు శ్రీను, చంటి, వినయ్ తదితరులు పాల్గొన్నారు.



## కళాశాల అధ్యాపకుల ప్రచారం



**నడిగూడెం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** వచ్చే విద్యా సంవత్సరంలో నడిగూడెంలోని కేఎల్ఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశం కోసం అధ్యాపకులు బుధవారం ముందస్తు ప్రచార నిర్వహించారు పదవ తరగతి చదువుతున్న విద్యార్థులను నడిగూడెం, మోతే మండలాల్లో కలుసుకొని ముందస్తు ప్రచారం నిర్వహించారు .కళాశాలలో ఉన్న సౌకర్యాలు పేద విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు కరపత్రాలు పంపిణీ చేశారు కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డి విజయ నాయక్ అధ్యాపకులు మహేష్ కృష్ణ ఉపేందర్ నాగరాజు ఈశ్వర్ రవి వర్మ తదితరులు పాల్గొన్నారు.

## క్షీరాభిషేకం

**నడిగూడెం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** తెలంగాణా రాష్ట్రవ్యాప్తంగా సహకార సంఘాల కాలపరిమితిని ఆరు నెలలు పొడిగించిన సందర్భంగా తెల్లబల్లి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ బుర్రా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి కోదాడ నియోజకవర్గ శాసనసభ్యురాలు నలమాద ఉత్తమ్ పద్మావతిరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది .ఈ సంధర్భంగా కేక్ కట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బుర్రా వెంకటేశ్వర్లు వైస్ చైర్మన్ కొల్లు వీరయ్య పాలకవర్గం డైరెక్టర్లు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు , సీఈవో కొల్లు ప్రభాకర్ రావు మోతుకూరి రాజారావు ముత్తేష్ లు పాల్గొన్నారు.



## బరాఖతుగూడెంలో నిశ్చయ్ శిబిరం

**మునగాల ఫిబ్రవరి 19 ప్రభాతవార్త** మండల పరిధిలోని బరాకత్ గూడెంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో నిశ్చయి శిబిరాన్ని బుధవారం నిర్వ హించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవీందర్ డాక్టర్ పుష్పలత మాట్లాడుతూ తెలంగాణలో క్షయ రహిత సమాజంగా నిర్మించేందుకు నిశ్చయ శిబిరం నిర్వహిస్తున్న చెప్పారు. 60 మంది తిమ్మడ పరీక్షల కోసం శాంపిల్స్ సేకరించడం జరిగింది. వచ్చిన రోగులకు బిపి మరియు షుగర్ పరీక్షలు చేయడం జరిగింది. రెండు వారాలకు మించి జ్వరము దగ్గు మరియు ఆకలి లేకపోవడం వంటి కారణాలు ఎవరికైనా ఉన్నట్లయితే ఇక్కడ ఉచితంగా పరీక్షలు చేసి మందులు అందించనున్నట్లు తెలిపారు.ఎలాంటి సైడ్ ఎఫెక్ట్ లేకుండా మందులు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ సూపర్వైజర్లు ఎస్టిఎల్ఎస్ పిడమర్తి సైదులు ఎస్ టి ఎస్ సుభాషిని గారు ల్యాబ్ టెక్నీషియన్ సతీష్ ఏఎన్ఎంలు భానుమతి, మమత, సరిత గ్రామ కార్యదర్శి శ్వేత రిటైర్డ్ ప్రధానో పాధ్యాయులు రవి ఆశాకార్యకర్తలు లింగమ్మ, కే రమణమ్మ, సైదమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# దీర్ఘకాలిక రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

*ఆలేరు ఫిబ్రవరి 19 ప్రభాతవార్త*

ఆలేరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో రైతులు దీర్ఘకాలిక రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఆలేరు పిఏసిఎస్ చైర్మన్ మొగుల గాని మల్లేష్ అన్నారు. బుధవారం పట్టణం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సభ్యులకు డైరీ లోన్ 34,00,500/ ఎల్ టి లోన్ 25,40,000/ పెద్దబోయిన మల్లేష్, సాపిడి ఉపేందర్, బొక్క నాగిరెడ్డి, బండ పూలమ్మ, వాకిటి శశి కుమార్ రెడ్డి, వేల్పుల శ్రీరాములు, అల్వాల జగన్, నోముల రాజు, వట్టిపల్లి నాగరాజు, బోదాసు నర్సింగ్ రావు, నుచ్చు నర్సయ్య, శివరాత్రి ఉప్పలయ్య , కూళ్ల మంగమ్మ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చెశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శ్రీమతి చింతకింది చంద్రకళ , డైరెక్టర్లు భైరపాక లక్ష్మి,విద్య సాగర్ రెడ్డి, కేతావత్ సుందరయ్య, దారెడ్డి శేఖర్ రెడ్డి, మారుపల్లి బుచ్చయ్య, బీస కృష్ణంరాజు,



దడిగె అంజయ్య, కూళ్ల సిద్దులు, అరె మల్లేషం, గవ్వల నర్సింహులు, బీజని ఉపేష్,సీ ఈ ఓ ఇందూరి వెంకట్ రెడ్డి రైతులు, సంఘం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరి గుట్ట




## అయ్యప్ప సన్నిధానంలో అన్నదానం

*. ఆలేరు ఫిబ్రవరి 19 ప్రభాతవార్త*



ఆలేరు పట్టణం లో శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్న సంతర్పణ కార్యక్రమము ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి పులి పలుపుల మహేష్ అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమం లో బోడపట్ల సిద్ధులు, స్వామి,కిషన్,బోడ పట్ల రాజశేఖర్,నారా నవీన్ కుమార్, కింగర్ల కుమారస్వామి, కారంపొడి సత్తి, కుండే వెంకటేష్, బండ శ్రీను, సుదగాని సాగర్, నరేష్, విష్ణువర్ధన్, అయ్యప్ప స్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు

## చల్లూరు లో రక్తదాన శిబిరం ఏర్పాటు

*రాజపేట, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త*



రాజాపేట మండలం చల్లూరు గ్రామంలో హిందూ బంధువుల ఆరాధ్య దైవం రాజాధి రాజుగా పిలువబడే ఛత్రపతి శివాజీ మహారాజు జయంతి సందర్భంగా బుధవారం చల్లూరు గ్రామం లో రక్తదాన శిబిరం నిర్వహించారు. శివాజీ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. సభ్యులకు, రక్తదానం చేసిన యువకులకు, పెద్దలకు, శిబిరానికి సహకరించిన దాతలకు, రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన అభయ బ్లడ్ బ్యాంక్ వారికి, అందరికి ఈ కార్యక్రమం విజయవంతం చేసినందుకు ధన్యవాదములు తెలిపారు.

## కార్యదర్శి ని సస్పెండ్ చేయాలని కలెక్టర్ కు వినతి

*రాజాపేట, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త*

రాజపేట మండలం పుట్టగూడెం కార్యదర్శి అవినీతి కి పాల్పడుతున్నారని, సస్పెండ్ చేయాలని గ్రామస్తులు బుధవారం కలెక్టర్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. గ్రామంలో ఇండ్ల కొలతలకు ఒక్కొక్కరి వద్ద పని నుంచి 10 నుంచి 12,000 రూపాయలు వసూలు చేశారని డిజిటల్ సర్వే అని చెప్పి మోసం చేశారని వివరించారు. పొడవు వెడల్పు కొలతలు వేయకుండా ప్రైవేటు సర్వేయర్ తో కొమ్మకు అయ్యారని తెలిపారు వెంటనే విచారణ చేపట్టి గ్రామస్తుల నుండి వసూలు చేసిన లక్ష 30 వేల రూపాయలు డబ్బులు రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో భూక్య పవన్ కళ్యాణ్, శ్రీకాంత్, తరుణ్, నాని, ప్రవీణ్, వినోద్, విజయ్ ఉన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరికలు

*మోటకొండూర్ ఫిబ్రవరి 19 ప్రభాతవా*

కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కొంతం మోహన్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాథరాజు , మండల పార్టీ అధ్యక్షులు గంగాపురం మల్లేష్ , ఆధ్వర్యంలో మండల కేంద్రానికి చెందిన మాజీ కురుమ సంఘం అధ్యక్షులు మాజీ వార్డు సభ్యులు మోటె అంజయ్య బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీ లోనికి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మోటె అంజయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు,ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ,బీర్ల ఆయిలయ్య చేస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షించి బి ఆర్ ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లుగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ నాయకులు భూమండ్ల శ్రీనివాస్ ,మాజీ ఉపసర్పంచ్ రేగు శ్రీనివాస్ ,మండల పార్టీ నాయకులు వంగాల మల్లేష్ గౌడ్, బుగ్గ కొమురయ్య ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ నీటి సంఘం అధ్యక్షులు కొల్లూరు యాదగిరి ,మేడికుంటపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు పన్నాల బుచ్చి రెడ్డి ,నాయకులు ఏదుల మల్లారెడ్డి ,జీవిలికపల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ నాయకులకు సన్మానం య్నెల్లల సంజీవరెడ్డి

*మోటకొండూర్ ఫిబ్రవరి 19 ప్రభాత వా*




నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కొంతం మోహన్ రెడ్డి మండల కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించబడ్డ బాస్కరుని రఘునాథరాజు లను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగపురం మలేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు యెల్లంల సంజీవ రెడ్డి వారిని శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం సంజీవరెడ్డి మాట్లాడుతూ.పార్టీ కోసం ఆహర్నిశలు కష్టపడేవారికి కాంగ్రేస్ పార్టీ గుర్తింపు కల్పిస్తుందని,పార్టీ అభివృద్ధి కోసం తన సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు

## విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

*తుర్కపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాత వా ర్త*

తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామ పరిధిలోని విశ్వ భారతి గ్లోబల్ స్కూల్లో బుధవారం చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శివాజీ చిత్రపటానికి పూలమాలవేసి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు శివాజీ వేష ధారణతో పలువురిని అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సకినాల వెంకటేశ్వర ప్రసాద్, ఉపాధ్యాయులు రాజేశ్వరి, సంతోషి, శైలజ, రాధా, శిరీష, లావణ్య, జకియా, విద్యార్థులు పాల్గొన్నారు

## ఇసుక ట్రాక్టర్లను అడ్డుకున్న సిపిఐ నాయకులు, రైతులు.



*రాజాపేట, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త*

రాజపేట మండలం రేణిగుంట బేగంపేట వాగు నుండి అక్రమ ఇసుక రవాణా యదేచ్ఛగా కొనసాగుతోంది. అటు రెవెన్యూ ఇటు పోలీసు అధికారులు పట్టించుకోవడంలేదని రైతులు సిపిఎం నాయకులు బుధవారం రోడ్డెక్కి తమ ఆందోళన తెలియజేశారు. నిత్యం 30కి పైగా ట్రాక్టర్ల అక్రమ ఇసుక రవాణా జరుగుతూ లక్షల గడిస్తున్నారని తెలిపారు. రెవెన్యూ పోలీసు అధికారులకు పలుమార్లు విన్నవించుకున్నప్పటికీ ఫలితం లేకుండా పోయిందన్నారు. జెసిబి తో నీరు ప్రవహిస్తున్న వాగు నుండి ఇసుక రవాణా కొనసాగుతుండడంతో అధికారుల తీరు అర్థమవుతుందన్నారు. వాగు సమీప రైతులు అడ్డుకున్నప్పటికీ, హెచ్చరించినప్పటికీ దొంగతనంగా ఇసుక రవాణా చేస్తున్న వారి పెత్తనం పెరిగిపోయిందని అందుకు అధికారులే కారణం అన్నారు. ఇసుక రవాణా వల్ల అనేక ప్రమాదాలు, నష్టాలు జరుగుతాయని తెలిసినప్పటికీ చెప్పినప్పటికీ కొందరు నాయకులు ఇసుక మాఫియా లీడర్లుగా మారారని స్పష్టం చేశారు. ఈ విషయంపై తహసిల్దార్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు సిపిఐ మండల శాఖ కార్యదర్శి చిగుళ్ల లింగం, పోచయ్య, హరినాథ్ తదితరులు చెప్పారు.

## పుట్టగూడెం పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలన

*రాజపేట, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త*



రాజాపేట మండలం పుట్టగూడెం ఎంపీపీ పాఠశాలలో బుధవారం మధ్యాహ్న భోజనం పిల్లలతో కలిసి భోజనం చేసి ఎలా ఉన్నదో పిల్లల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్. ఎస్. యు. ఐ. జిల్లా కార్యదర్శి మూడవత్ రవీందర్ నాయక్, వెంకటేష్, కార్తీక్, సతీష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## జి. ఆర్. ఎస్ కన్వెన్షన్ హాల్ ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే

*తుర్కపల్లి ,ఫిబ్రవరి 19 ప్రభాతవార్త*

తుర్కపల్లి మండలం వెంకటాపూర్ గ్రామ పరిధిలో నూతనంగా నిర్మించిన జి ఆర్ ఎస్ కన్వెన్షన్ హాల్ను ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫంక్షన్ హాల్ యజమాని గులివి రమేష్ ఆమెను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు కల్లూరి రామచంద్ర రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి ,మాజీ ఎంపీటీసీలు గిద్దె కరుణాకర్, పలుగుల నవీన్ కుమార్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# చండూరులో తాగునీటి సమస్యకు పరిష్కారం

**గత ఏడాది రూ.9.80 కోట్లు విడుదల**
**2 ఓవర్‌హెడ్ ట్యాంకులు, పైప్‌లైన్‌ల నిర్మాణం**
**వేగంగా నిర్మాణ పనులు**
**వేసవినాటికి పూర్తికానున్న పనులు**

**చండూరు,19ఫిబ్రవరి,ప్రభాతవార్త:** చండూరు మున్సిపాలిటీ వాసులకు త్వరలో తాగునీటి కష్టాలు తీరనున్నాయి.అమృత్ 2.0 పథకం కింద చండూరు మున్సిపాలిటీకి గత ఏడాది 9.80 కోట్ల నిధులు మంజూరుకాగా,ఈ నిధులతో ఓవర్ హెడ్ ట్యాంకులు,పైపులైన్‌ల నిర్మాణం చేపట్టి తాగునీరు అందించ నున్నారు. గత సంవత్సరం సెప్టెంబర్‌లో స్థానిక ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి పనులకు ప్రారంభోత్సవం చేశారు.నిబంధనలమేరకు మే నాటికి పనులు పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.ప్రస్తుతం పైపులైన్ పనులు చివరిదశకు చేరుకున్నాయి.

**రూ.9.80కోట్లతో పనులు:**

చండూరు మున్సిపాలిటీలో తాగునీటి సమస్య పరిష్కారానికి అమృత్ 2.0 పథకం కింద రూ.9.80కోట్లు మంజూరు అయ్యాయి.ఈ పథకంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం నిధులు 50శాతం, రాష్ట్ర ప్రభుత్వం 30శాతం, మున్సిపాలిటీ నుంచి మరో 20శాతం నిధులు ఉన్నాయి.ఈ నిధులతో 5 లక్షల లీటర్ల సామర్థ్యం తో 2ఓవర్‌హెడ్ ట్యాంకులు



నిర్మించడం తో పాటు ప్రజల అవసరానికి అను గుణంగా పైపులైన్‌ల నిర్మాణం చేపట్టారు. ఇప్పటికే పట్టణంలో 11లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన 13 వాటర్ ట్యాంకులు ఉండగా, నూతనంగా నిర్మిస్తున్న ట్యాంకులతో కలిపి 20 లక్షల లీటర్ల నిల్వ సామర్థ్యం ఉంటుంది.దీంతో ప్రజలకు తాగునీటికి ఢోకా ఉండదు.

**సరిపడా ట్యాంకులు లేకపోవడంతో:**

మున్సిపాలిటీలో 10 వార్డులు ఉన్నాయి. అక్కడి ప్రజలకు నీటిసరఫరాకు సరిపడా ఓవర్‌హెడ్ ట్యాంకులు లేకపోడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి.పలు చోట్ల మిషన్ భగీరథ నీరు సక్రమంగా సరఫరా కాకపోవడంతో ,ప్రైవేటు నీటి ప్లాంట్‌లవద్ద ప్రజలు కొనుక్కొని తాగాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.కాగా నూతనంగా ఏర్పాటు చేస్తున్న ట్యాంకుల నిర్మాణంతో ప్రజలకు తాగునీటి సమస్య తీరనుండటంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

**భవిష్యత్తులో 24 గంటలు త్రాగునీటి వసతి కల్పిస్తాం:**
**...నిర్మాణపనులు 50శాతం పూర్తి అయ్యాయి.**
**నాగప్రసాద్ ఏఈఈ, చండూరు**



మున్సిపాలిటీకీ అమృత్ పథకం కింద రూ.9.80 కోట్లు మంజూరు అయ్యాయి.గతేడాది ఆగష్టు నుంచి తాగునీటి సమస్య పరిష్కారంపై దృష్టి సారించాం. మునిసిపాలిటీలో 5 లక్షల లీటర్ల సామర్థ్యంతో రెండు ఓవర్‌హెడ్ ట్యాంకులు నిర్మిస్తున్నాం.నల్లాల సౌకర్యం లేని ప్రాంతాలలో పైపులైన్ పనులు చేపట్టాము. చండూరు మున్సిపాలిటీలో మేలోగా పనులు పూర్తి చేసి ప్రజలకు త్రాగునీటి సరఫరాలో ఇబ్బంది లేకుండా చూస్తాం.ఇది ప్రారంభం మాత్రమే.రెండో దశనుండి 24 గంటలు త్రాగునీటి వసతి ఉంటుంది.




## అంగన్వాడీలో గర్భిణీలకు శ్రీమంతాలు, పిల్లలకు బర్త్‌డేలు

**చండూరు/గట్టుప్పల్,19ఫిబ్రవరి,ప్రభాతవార్త:**



గట్టుప్పల్ మండలం తెరటిపల్లిలోని అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలకు శ్రీమంతాలు, పిల్లలకు బర్త్‌డేలు బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిడిపివో లావణ్యకుమారి,ఎసిడిపివో వెంకటమ్మలు హాజరై మాట్లాడుతూ గర్భిణీలు పౌష్టికాహారాన్ని తీసుకొని జాగ్రత్తగా ఉండాలని,ఎండాకాలం సమీపిస్తున్న వేళ్లలో నీళ్లు,పండ్లు,పాలు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు.చిన్నపిల్లలు కూడా జాగ్రత్తగా ఉండాలని ,వారికి పౌష్టికాహారాన్ని అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ యాదమ్మ, అంగన్వాడీ టీచర్ ఉషారాణి,ఆయా ప్రమీల, గర్భిణీలు,పిల్లలు,తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ధర్మ రక్షకుడు ఛత్రపతి శివాజి

**..సామాజిక కార్యకర్త సంతోష్‌యాదవ్**
**...యరగండ్లపల్లిలో ఘనంగా శివాజీ జయంతి వేడుకలు**

**మర్రిగూడ,19ఫిబ్రవరి,ప్రభాతవార్త:** సమాజంలో సమానత్వ భావాన్ని చాటుతూ హిందూ సమాజ నిర్మాణానికి పాటుపడిన హిందూ ధర్మ రక్షకుడు ఛత్రపతి శివాజీ అని యువజన నాయకుడు,సామాజిక కార్యకర్త వల్లంల సంతోష్ యాదవ్ అన్నారు.మర్రిగూడ మండలంలోని యరగండ్లపల్లిలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు సంతోష్‌యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ భవానీ అమ్మవారి ఆశిస్సులతో ఖడ్గాన్ని ధరించి సమసమాజ స్థాపనకు కృషి చేసిన



బహుజన చక్రవర్తి అని కొనియాడారు.హైందవ ధర్మాన్ని కాపాడుతూ పేద ప్రజలకు ఎం కావాలో ఆలోచించిన మహనీయుడన్నారు.శివాజీ పరిపాలనలో స్త్రీలకు గౌరవం దక్కిందని,మాతృమూర్తి అంటే ఆయనకు ఎనలేని భక్తి అని అన్నారు.శివాజీ జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకొని ఆయన మార్గంలో నడవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఆయన స్ఫూర్తితోనే సమాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సంతోష్‌యాదవ్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో గ్రామంలోని యువకులు,పెద్దలు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

**కొండమల్లేపల్లి,19ఫిబ్రవరి,ప్రభాతవార్త:**



అంగన్వాడీ టీచర్స్,హెల్పర్స్ ఏఐటియుసి యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు యడమ సుమతమ్మ యాదయ్య దంపతుల కుమార్తె తన్వీకశ్రీ, విజయ్‌ల వివాహం బుధవారం మండల కేంద్రంలోని విజయలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో జరిగింది.ఈ వివాహ వేడుకలకు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్,మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డిలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ వివాహ వేడుకల్లో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ,పార్లమెంట్ కోఆర్డినేటర్‌ఎంఏ సిరాజ్ ఖాన్, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన్‌రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదులు,మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్,కంబాలపల్లి సర్వయ్య,వస్కుల కృష్ణయ్య,అంగన్వాడీ అధికారులు, సూర్వైజర్లు,టీచర్లు,వివిధ పార్టీలకు చెందిన నాయకులు,ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల ఆవరణను చదును చేయించిన ...మహమ్మద్ అహ్మద్

**చండూరు,19ఫిబ్రవరి,ప్రభాతవార్త:**



ప్రభుత్వ పాఠశాల ఆవరణలో సుమారు 20 వేల రూపాయల తన సొంత ఖర్చులతో మట్టి పోయించి చదును చేయించారు చండూరు పట్టణానికి చెందిన ప్రముఖ్య వ్యాపారవేత్త మహమ్మద్ అహ్మద్.మన బడి,మన చేయూత కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయన బుధవారం తన జెసిబి,ట్రాక్టర్‌లను ఉపయోగించి పాఠశాల మైదానంలో మట్టి పోయించి చదును చేయించారు.వర్షాలు వచ్చినప్పుడు పాఠశాల ఆవరణలో ఏర్పడిన గుంతలను,క్రీడా స్థలాన్ని బాగు చేయించారు.ఈ సందర్భంగా సహకరించిన మహమ్మద్ అహ్మద్‌ను ఉపాధ్యాయులు మజీద్,యాదగిరి,కరుణాకర్‌రెడ్డిలను ప్రధానోపాధ్యాయులు ఎడ్ల భిక్షం అభినందించారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ 398వ జయంతి వేడుకలు

**చింతపల్లి,19ఫిబ్రవరి,ప్రభాతవార్త:** చింతపల్లి మండల కేంద్రంలో బుధవారం బజరంగ్‌దళ్,విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ 398వ జయంతి వేడుకలను అంగరంగవైభవంగా నిర్వహించారు.పురవీధులగుండా బైక్ ర్యాలీ నిర్వహించి ఛత్రపతి శివాజీ ఫ్లెక్సీకి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నేటి తరానికి శివాజీ ఆదర్శమని కొనియాడారు.ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకొని సమాజ అభివృద్ధిలో తనదైన పాత్ర పోషించాలన్నారు. శివాజీ చూపిన ధైర్య సాహసాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సోమరాజు ప్రదీప్,చెనమోని రాములు,శివార్ల రమేష్,సముద్రాల నగేష్,బొడ్డు మహేష్,అభినవ్,శివకుమార్,కుకడపు రామకృష్ణ,వెన్నం శేఖర్,చెట్లపల్లి ప్రసాద్,చెన్నయ్య,పున్నం భీమేష్,ఉప్పల యాదయ్య,కుంభం శ్రీనివాస్‌రెడ్డి,బజరంగ్‌దళ్,విశ్వహిందూ పరిషత్ నాయకులు,హైందవ సోదరులు పాల్గొన్నారు.



## పులి సరోత్తమ్ రెడ్డిని గెలిపించాలి

**కట్టంగూర్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త** ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న బిజెపి బలపరిచిన అభ్యర్థి పులి సరోత్తమ్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ బుధవారం మండలం లోని అయిటి పాముల లోని పాఠశాలలో బిజెపి నాయకులు ప్రచారం నిర్వహించారు. సందర్భంగా సర్వోత్తమ్ రెడ్డికి మొదటి



ప్రాధాన్యత ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ మండల బిజెపి అధ్యక్షుడు నీలం నాగరాజు గౌడ్, సీనియర్ నాయకులు పబ్బు వెంకటేశ్వర్లు గౌడ్, బూత్ అధ్యక్షులు కంబాలపెలి సైదులు యాదవ్, దొమ్మాటి శ్రీను, పబ్బు ప్రశాంత్ పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన నకిరేకల్ సిఐ రాజశేఖర్

నకిరేకల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 19

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో గల డాక్టర్ వీరబ్రహ్మం వెంకటరామ నర్సింగ్ హోమ్ లో హైదరాబాద్ మలక్ పేట యశోద హాస్పిటల్ వారి సహ కారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో గుండె ఊపిరి తిత్తులు ,కిడ్నీ ,గైనకాలజీ సమస్యలకు, షుగర్ బీపీ లకు ఉచిత పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ వీర బ్రహ్మం కుమార్తె డాక్టర్ శిరీష రౌతు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిబిరాన్ని నకిరేకల్ సీ.ఐ రాజశేఖర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మలక్ పేట యశోద హాస్పిటల్ నుంచి విచ్చేసిన ఆర్థోపెడిక్ డాక్టర్ డాక్టర్ శ్వేత, జనరల్ ఫిజీషియన్స్ డాక్టర్ నవీన్ కుమార్, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి అలాగే గైనకాలజీ డాక్టర్ లోకేశ్వరి పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించారు. వెరికోస్ వెయిన్స్ డయాబెటిక్ ఫుటాలజీ, జనరల్ సర్జన్ డాక్టర్ శిరీష రౌతు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పద్మావతి లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ ప్రకాష్ రావు, లయన్స్ ఛారిటబుల్ ట్రస్ట్



అధ్యక్షుడు లయన్ నెమరుగోముల రామ్మోహనరావు కార్యదర్శి లయన్ యాదగిరి రెడ్డి జిల్లా బాధ్యులు లయన్ సూర్యకుమార్, కోటగిరి ఎల్లయ్య సెంటినియర్ క్లబ్ అధ్యక్షులు లయన్ సోమేష్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :

చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన రూపని వెంకన్న ఇటీవల మృతి చెందాడు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు కంచర్ల వెంకట్ రెడ్డి మృతుడి కుటుంబానికి పంపించిన రూ.5వేలు నగదును ఆపార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బోయపల్లి వెంకన్న గౌడ్ పార్టీ శ్రేణులతో కలిసి బుధవారం అందజేశారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి ప్రకటించారు. బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాలకూరి వెంకటేష్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ రుద్రారపు శ్రీను, మాజీ వార్డు సభ్యుడు



మామిడి నగేష్ గౌడ్, ప్రధానకార్యదర్శి రుద్రారపు లక్ష్మణ్, కోశాధికారి దేశపాక శ్రవణ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చుక్క గణేష్, సీనియర్ నాయకులు మామిళ్ళ దానయ్య, శిరసు ముత్యాలు, చిలివేరు కృష్ణ, మెట్టు నర్సింహా, రూపని రాములు, రూపని శివ తదితరులు పాల్గొన్నారు.




# మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి నకిరేకల్ బైపాస్ నందు ఘన స్వాగతం



**నకిరేకల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 19** సూర్యపేట జిల్లా చివ్వెంల మండలం దురాజ్ పల్లి గ్రామంలో జరుగుతున్న శ్రీ లింగమంతుల స్వామి వారి జాతరకు వెళ్తున సందర్భంగా తెలంగాణ రాష్ట్ర శ్రీ తీ సినిమాటోగ్రఫీ శాఖమంత్రి వర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కి, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కి నకిరేకల్ పట్టణంలోని బైపాస్ నందు స్వాగతం పలికిన., నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తులలక్ష్మారెడ్డిఅనంతరంభారీకాన్వాయ్‌తో జాతరకు బయలుదేరారు...

# వీరత్వానికి ప్రతీక ఛత్రపతి శివాజీ


చిట్యాల రూరల్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :



వీరత్వానికి ప్రతీక ఛత్రపతి శివాజీ అని, లక్ష్యసాధనకు యువత శివాజీని ఆదర్శంగా తీసుకోవాలని ధర్మరక్ష సమితి నాయకులు నార్సింగ్ రాజు, విశ్వహిందూ పరిషత్ జిల్లా సహాయకార్యదర్శి గరిషె శేఖర్ సూచించారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని చిట్యాల మండలం లోని గుండ్రాంపల్లి గ్రామంలో హిందూ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు శివాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ తన పాలనలో అనేక నూతన సంస్కరణను తీసుకొచ్చి ప్రచారంజక పాలన చేశారన్నారు. మొఘల్ సామ్రాజ్యాన్ని పతనం చేసి హిందూ సామ్రాజ్యాన్ని నిర్మించిన భరతమాత ముద్దుబిడ్డ శివాజీ అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు కొయగూర నర్సింహా, సింగిల్విండో మాజీ డైరెక్టర్ భీమిడి చిన్న వెంకట్ రెడ్డి, నాయకులు మారగోని అంజయ్య, మారయ్య, చెరుకుపల్లి సాయిలు, బుస్సు మధుసూదన్, బత్తుల నర్సింహా, రెడపాక సురేష్, బత్తుల సైదులు, వెల్లంకి ప్రేమ్ కుమార్, కుంభం బలరాం, కళ్లెం రమేష్, కొయగూర సైదులు, నల్లగంటి శ్రీరాములు పాల్గొన్నారు

# పరామర్శించి.. ఆర్థిక సాయం చేసి

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :



ఇటీవల రోడ్డుప్రమాదంలో మృతి చెందిన చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన చేపూరి బాబూరావు కుటుంబాన్ని ఆగ్రామానికి చెందిన మర్రి గోపాల్ రెడ్డి బుధవారం పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. బాధిత కుటుంబానికి సానుభూతి ప్రకటించారు. రూ.10వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. మృతుడి ఇద్దరు కూతుళ్ల చదువులకు సహకరిస్తానని, భవిష్యత్తులోనూ కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కుటుంబ పెద్దను కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాబురావు కుటుంబాన్ని దాతలు ముందుకొచ్చి ఆదుకోవాలని ఆయన కోరారు.

# బాధితుడికి ఆర్థిక సాయం అందజేత

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :



చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కట్టెల లింగస్వామికి ఇటీవల ఎడమ కాలికి గాయమవ్వగా వైద్య చికిత్సలో కాలుని తొలగించారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కంచర్ల వెంకట్ రెడ్డి ఆయనను బుధవారం పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 10వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బోయపల్లి వెంకన్న గౌడ్, మాజీ ఉప సర్పంచ్ రుద్రారపు శ్రీను, ప్రధానకార్యదర్శి రుద్రారపు లక్ష్మణ్, కోశాధికారి దేశపాక శ్రవణ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చుక్క గణేష్, పార్టీ సీనియర్ నాయకులు మామిళ్ళ దానయ్య, పెరిక ఈశ్వరయ్య, చిలివేరు కృష్ణ, పొలిమేర శ్రీకాంత్, కందుకూరి భిక్షం తదితరులు పాల్గొన్నారు.

# కొండ లింగయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అంద చేసికొండ జానయ్య గౌడ్

నకిరేకల్ ప్రభాతవార్త. ఫిబ్రవరి 19



నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 6 వ వార్డ్ కు చెందిన కొండ లింగయ్య గౌడ్ దశ దినఖర్మ ఈ రోజు వారి స్వగృహం నందు నిర్వహించిన కార్యక్రమం నకు హాజరు అయి వారి కుటుంబ సభ్యులైన కొండ శ్రీనివాస్ గౌడ్, కొండ రవి గౌడ్, కొండ అశోక్ గౌడ్ ల పరామర్శించి సంతాపం వ్యక్తం చేసి కీ, శే, కొండ నాగయ్య గౌడ్ ట్రస్ట్ ద్వారా ట్రస్ట్ చైర్మన్ అయిన కొండ శ్రీను గౌడ్ సహకారం తో 5000 ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన నకిరేకల్ కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కొండ జానయ్య గౌడ్ ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు కొండ యాదగిరి గౌడ్, చౌగోని వెంకన్న గౌడ్, కొండ శ్రీను గౌడ్, మాదగోని వెంకన్న గౌడ్, కొండ సైదులు గౌడ్, కొండ వెంకన్న గౌడ్, కొండ శ్రీను గౌడ్, కొండ వెంకటేశ్వర్లు గౌడ్, తదితరులు పాల్గొన్నారు

# పార్టీ గెలుపుకు కృషి చేయాలి

నార్కట్‌పల్లి,ప్రభాతవార్త ఫిబ్రవరి 19



రాబోయే ఎన్నికల్లో క్షేత్ర స్థాయిలో పార్టీని బలపరిచి నాయకుల గెలుపుకు కృషి చేయాలని బిఆర్ఎస్ వ్యవ స్థాపకులు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సూచించారని తెలిపారు మండల పార్టీ నాయకులు రాయగిరి శివశంకర్. కెసిఆర్ జన్మదిన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల నాయకుడు రాయగిరి శంకర్ ఆయనను మర్యాద పూర్వకంగా కలుసుకుని ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఉద్యమనాయకుడిని కలవడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన అన్నారు.

# రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగం కి 30 శాతం నిధులు కేటాయించాలి

విద్యారంగ సమస్యలు పరిష్కరించకపోతే కాంగ్రెస్ ను గద్దె దించే వరకు కొట్లాడుతాం

టీ నాగరాజు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి







**నల్గొండ ప్రభాతవార్త ఫిబ్రవరి 19** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), నల్లగొండ జిల్లా 45వ మహాసభలు జిల్లా కేంద్రములో నీది। కమ్యూనిటి హల్ సీతారాం ఏచూరి నాగర్ లో ప్రారంభ మయ్యాయి. ఈ మహ సభకు శీనీ। రాష్ట్ర కార్య దర్శి టి. నాగరాజు ముఖ్య అతిథిగా హాజరైన మాట్లడుతు వచ్చే రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగం కి 30 నిధులు కేటాయించి వారు ప్రభుత్వంనీ డిమాండ్ చేశారు రాష్ట్రం లో విద్యారంగం కానీ అవసరమం కి సరిపొయ్యే నిధులు లేక విద్యారంగం లో సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అనే విధంగా రాష్ట్రం లో గతా 8 నెలల నుండి మెస్ కాస్మొటిక్ చార్జీలు విడుదల కలేదు పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్ రీయంబర్స్ మెంట్ విడుదల చేయలి .పెరిగిన ధరలకు అనుగుణంగా మధ్యహ్నాం భోజనం బిల్లులు పెంచాలి అన్న. అద్దె భవనల్లో నడుస్తున్న గురుకులకి స్వంత భవనలు నిర్మించాలి. ప్రతి ప్రభుత్వం పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం లో విద్య బోధన అందించా లి రాష్ట్ర యునివర్సిటీ లో అన్ని కోర్సులకి ప్రొపేసర్స్ నీ నియమించాలి రాష్ట్ర బ్రభుత్వం 30శాతం నిధులు కేటాయిస్తే తప్ప ఈ విద్యారంగం లో నె లకొన్న సమస్యలు పరిష్కారము అయ్యే పరిస్థితి లేదు అన్నారు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి డి. కిరణ్ మాట్లాడుతూ జిల్లాలో విద్యారంగ సమస్యల పరిష్కారానికి అలుపెరుగని పోరాటాలు ఎస్ఎఫ్ఐ నిర్వహిస్తున్నదనీ, పెండింగ్ స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల విడుదల కోసం కోసం, మెస్ కాస్మోటిక్స్ చార్జీల పెంపు కోసం, ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలని, ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని, అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో, కళాశాలల్లో ఫీజులు నియంత్రించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు నిర్వహించామన్నారు. జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలు, కేజీబీవీలు, గురుకులాలు, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ మరియు ప్రభుత్వ హైస్కూల్లో ప్రాథమిక పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేసామన్నారు. ఎస్ఎఫ్ఐ పోరాట ఫలితంగానే మెస్, కాస్మోటిక్స్ చార్జీలు పెరిగాయన్నారు. దేశ సమైక్యత, సమగ్రతలను కాపాడేందుకు నిరంతరం కృషి చేస్తోందనీ, విద్యార్థులను బోర్డు,ఇతర పోటీ పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు పదవ తరగతి టాలెంట్ టెస్ట్, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మోడల్ ఎంసెట్ పరీక్షలు అత్యున్నత ప్రమాణాలతో మోడల్ పరీక్షలు నిర్వహిస్తున్నామనీ, విద్యార్థులలో దేశభక్తి భావాలు పెంపొందించడానికి జాతీయ నాయకుల జయంతులు, వర్ధంతులు, సమాజం పట్ల అవగాహన కల్పించేందుకు పలు అంశాలపై సెమినార్లు, చర్చాగోష్ఠులు, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించినట్లు తెలిపారు త్యాగాల గడ్డపై 45వ జిల్లా మహాసభలు చారిత్రాత్మ భవిష్యత్తులో జిల్లా విద్యారంగ అభివృద్ధికి అనేక అంశాలపై సమగ్రంగా చర్చించి పలు తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు. మహాసభల జయప్రదంకై విద్యారంగ శ్రేయోభిలాషులు, మేధావులు, ఉపాధ్యా యులు, అభ్యుదయ వాదులు, విద్యార్థులు తమ విలువైన సూచనలు, సలహాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమం మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీ నారాయణ, సలీం, సత్తయ్య, మల్లంమహేష్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మంపాటి శంకర్ కుర్ర సైదా నాయక్,రమావత్ ,కుంచం కావ్య,లక్ష్మణ్ ,కోరె రమేష్, బుడిగ వేంకటేష్ ,ముస్కు రవిందర్ స్పందన,సిరి,జగన్ వీరన్న, సంపత్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఎంఏ. సైఫ్,మారుపాక కిరణ్ జగదీష్ , మహాత్మా గాంధీ యూనివర్సిటీ నాయకులు రవి, రోహిత్ తదితరులు పాల్గొన్నారు

# రైతు భరోసా ఫిర్యాదుల స్వీకరణకు వెంటనే ఫిర్యాదుల విభాగాలను ఏర్పాటు చేయాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త ఫిబ్రవరి 19** బుధవారం ఆమె రైతు భరోసా పై జిల్లా,మండల అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రైతు భరోసా సర్వే సందర్భంగా కొన్ని సబ్ డివిజనల్ సర్వే నంబర్లలో పాక్షికంగా వ్యవసాయ యోగ్యం కానీ భూమిని గుర్తించడం జరిగిందని,సుమారు 12,000 ఎకరాలు మొదటి విడతలో గుర్తించడం జరిగిందని, ఈ వివరాలను శనివారం లోపు ఆన్లైన్లో నమోదు చేయాలని ఆమె సూచించారు. రైతు భరోసా కి సంబంధించి ఫిర్యాదుల స్వీకరణ నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని వ్యవసాయ అధికారుల కార్యాలయాలలో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలన్నారు. శనివారం వాటన్నిటిని స్వీకరించి సోమవారం ప్రజావాణి లోపు పరిష్కరించాలని చెప్పారు .ప్రతి ఎం ఏ ఓ కార్యా లయంలో ఒక టేబుల్ ఏర్పాటు చేసి ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలని అన్నారు. యూరియా సరఫరా పై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యూరియా సరఫరాను ఏఈఓ స్థాయిలో పర్యవేక్షించాలని, యూరియా సరఫరా పై ఎప్పటికప్పుడు ఆన్లైన్లో పరిశీలించాలని, వివరాలన్నింటిని ఏఈఓ వారిగా వాట్స్అప్ గ్రూప్లో పంపించాలని తెలిపారు. యూరియా సరఫరా విషయాలపై మల్టీ డిసిప్లినరీ బృందాలను ఏర్పాటు చేశామని, యూరియకు రైతుల ఇబ్బందులు పడకూడదని తెలిపారు .యూరియా సరఫరా పార దర్శకంగా ఉండాలని, సప్లై లో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసు కోవాలని, ప్రతి మండల వ్యవసాయ అధికారి ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఆర్డీవోలు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ ,వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ,మండల వ్యవసాయ అధికారులు, తదితరులు ఈ టెలికాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి

బిఆర్ఎస్ పట్టణ యూత్ అధ్యక్షులు పొట్ట మధు

**దేవరకొండ, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** విద్యార్థులు బాగా చదువుకొని భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ పట్టణ యూత్ అధ్యక్షులు పొట్ట మధు అన్నారు. పట్టణంలో సంజయ్ కాలనీలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 4వ తరగతి , 5వ తరగతి చదువుతున్న 25 మంది విద్యార్థులకు గురుకుల ప్రవేశ పరీక్షలకు అవసరమైన ప్యాడ్లు , పెన్నులు,పెన్సిల్లు, రబ్బర్లు వంటి సామగ్రిని బుధవారం అందించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ ఇష్టంతో, కష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలను రాబట్టగలమన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులు పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలనే సదుద్దేశంతో పరీక్ష సామగ్రి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం పాఠశాల ఆవరణలో మధు మొక్క నాటారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండు నరేష్, నాగిళ్ల సంతోష్, అంకురి సంతోష్, పొట్ట బిక్షపతి, జిల్లా వెంకటేష్, శ్రావణ్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.





## నల్లగొండ వార్త

# బడ్జెట్‌లో ఉపాధి హామీకి రూ.2.50వేల కోట్లు కేటాయించాలి

**కొండమల్లేపల్లి,19ఫిబ్రవరి,ప్రభాతవార్త:**



కేంద్రప్రభుత్వం ఉపాధిహామీకి బడ్జెట్‌లో రూ.2.50వేల కోట్లు కేటాయించి ,రోజుకూలీ 600ల రూపాయలు పెంచాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం కొండమల్లేపల్లి మండలం కొలుపుంతలపాడ్ గ్రామంలో ఉపాధిహామీ కూలీల పని ప్రదేశంలో కూలీల సమస్యలు తెలుసుకొని ,అనంతరం ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 1న పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ కేవలం 86 వేల కోట్లు ఉపాధిహామీకి కేటాయించడంవల్ల కూలీలకు పని దూరం చేయడం జరుగుతుందని ఆవేధన వ్యక్తం చేశారు.ఇప్పటికీ అమలు చేస్తున్న ఉదయం,సాయంత్రం రెండుసార్లు పని ప్రదేశంలో ఫోటోలు తీసే విధానంవల్ల గ్రామీణ ప్రాంతంలో ఏజెన్సీ ఏరియాల్లో ఇంటర్నెట్ సపోర్టు చేయకపోవడం ఫోటోలు అప్లోడ్‌కాకపోవడంతో నేటికీ వేతనాలు చెల్లించలేని పరిస్థితిలో ఉన్నదని ,కొన్ని గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్ లేకపోవడంతో మూడు గ్రామ పంచాయితీలు ఒకే ఫీల్డ్ అసిస్టెంట్ ఫోటోలు అప్లోడ్ చేయలేని పరిస్థితి ఉందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో 86నుండి 2లక్షల 50వేల కోట్లు పెంచి,రోజు కూలీ 6వందల రూపాయలు,200 వందల పని దినాలు పెంచి పట్టణ ప్రాంతాలకు ఉపాధిహామీ చట్టాన్ని విస్తరింపజేయాలని అన్నారు.సీనియర్ మేట్లను నియమించాలని ,ఫోన్ అప్లోడ్ విధానాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల బాధ్యులు ఎ.వెంకటయ్య,కూలీలు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శివాజీ శోభాయాత్ర

...శివాజీ యువదళ్

**కొండమల్లేపల్లి,19ఫిబ్రవరి,ప్రభాతవార్త:**



శివాజీ యువదళ్ కొండమల్లేపల్లివారి ఆధ్వర్యంలో శివాజి జయంతి సందర్భంగా కొండమల్లేపల్లి పట్టణంలో బుధవారం శోభాయాత్ర అంగరంగ వైభవంగా నిర్వహించారు.డప్పు చప్పుళ్లతో ,కోలాట బృందాలు, కాషాయ జెండాల మధ్య కొండమల్లేపల్లి పట్టణంలో శోభ యాత్ర నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొండమల్లేపల్లి ఎస్ఐ రామ్మూర్తి హాజరై జెండా ఊపి శోభాయాత్రను ప్రారంభించారు. కార్యక్రమంలో దేవరకొండ అసెంబ్లీ కన్వీనర్ ఎటి కృష్ణ పాల్గొని మాట్లాడుతూ శివాజీ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ,దేశం కోసం ధర్మం కోసం అనే నినాదంతో ముందుకెళ్లాలని అన్నారు.ఈ కార్యక్రమంలో శివాజీ యువదళ్ సభ్యులు శేఖర్ యాదవ్, భూతరాజు భరత్‌కుమార్, అంజి యాదవ్,గోపి ,అంజన్, మల్లేష్ యాదవ్, బావల సాయి,నాగరాజు నాయక్,సురేష్ నాయక్, నాని, మహేష్, ప్రవీణ్, చందు,ఉదయ్,మధు,నాగ,ఆకాష్,అంజి,సాయి,ఉదయ్, పాల్గొన్నారు.

## విద్యుత్తు కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)

సూర్యాపేట పట్టణం జమ్మిగడ్డ యస్ ఈ విద్యుత్ సర్కిల్ కార్యాలయాన్ని బుధవారం ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తనిఖీ చేశారు . ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ జిల్లాలో ప్రతిరోజు ఎంత విద్యుత్ వినియోగిస్తున్నారు, ఎంత లోడ్ వాడుతున్నారు అని అడిగి తెలుసుకున్నారు.జిల్లాలో 33/11కే వి సబ్ స్టేషన్లు 97,132/33 కే వి సబ్ స్టేషన్లు 9,220/ 132 కే వి సబ్ స్టేషన్ 1 , 400 /220 కే వి సబ్ స్టేషన్ 1 ల ద్వారా విద్యుత్ సరఫరా చేస్తున్నామని అధికారులు కలెక్టర్ కి వివరించారు.వచ్చే వేసవి దృష్ట్యా వ్యవసాయ రంగానికి,నిర్మాణ, గృహ రంగానికి విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం జరగకుండా సరఫరా



చేసేందుకు ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.తదుపరి సబ్ స్టేషన్ లోని పవర్ ట్రాన్స్ ఫార్మర్స్, లోడ్స్ పరిశీలించారు.ఈ కార్యక్రమం లో యస్ ఈ బి ఫ్రాంక్లిన్,డి ఈ టెక్నికల్ దాలి నాయుడు, ఎ డి ఈ కమర్షియల్ పి అశోక్,అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకర్లు ఇచ్చిన లక్ష్యలను సాధించాలి

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట

)బ్యాంకర్లు ఇచ్చిన లక్ష్యాలను సాధించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ సమావేశ మందిరం లో డి సి సి ట్రై మాక్షిక సమావేశం కన్వీనర్ చామల బాపూజీ తో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు నిర్వహించారు.బ్యాంకర్లు పంట రుణాలు , దీర్ఘకాలిక వ్యవసాయ రుణాలు, ప్రాధాన్యత రంగాలకు కేటాయించిన లక్ష్యాలను అధిగామించాలని బ్యాంకర్లకు అదనపు కలెక్టర్ ఆదేశించారు. పంట రుణాలలో ఈ వార్షిక బడ్జెట్ లో 2942.48 కోట్లు లక్ష్యం కాగా 3406.84 కోట్లు సాధించి .115.78 శాతం వృద్ది సాధించారాని తెలిపారు.దీర్ఘ కాలిక వార్షిక బడ్జెట్ లో 2683.44 కోట్లు లక్ష్యం కాగా 1916.66 కోట్లు లక్ష్యాలను సాధించి , 71.42 శాతం వృద్ధి సాధించారని అన్నారు.ప్రాధాన్యత రంగాలలో 7570.66 కోట్లు లక్ష్యం కాగా 6344.08 కోట్లు సాధించి 83.81 వృద్ది సాధించారని జిల్లా వార్షిక ప్రణాళికలో వార్షిక బడ్జెట్ 8994.16 కోట్లు లక్ష్యంగా పెట్టుకొనగా 8023.84 కోట్లు సాధించి 89.21 శాతం వృద్ది సాధించారని అలాగే మొత్తం వ్యవసాయ రుణాలలో వార్షిక బడ్జెట్ లలో 5625.92 కోట్లు లక్ష్యం కాగా 5323.58 కోట్లు సాధించి 94.62 శాతం వృద్ది




సాధించారని అదనపు కలెక్టర్ తెలిపారు.బ్యాంకర్లు వారీగా సాధించిన లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. కొన్ని బ్యాంక్ లలో రుణాలు అందించటంలో వెనకబడి ఉన్నాయని అట్టి బ్యాంక్ లు వారికి కేటాయించిన లక్ష్యలను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. బ్యాంకర్లు రైతులకు పంట రుణాల మంజూరులో ఎలాంటి ఇబ్బంది లేకుండా మంజూరు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఈ సమావేశం ల్ ఆర్ బి ఐ ఏ జి యమ్ రెహమాన్, యస్ బి ఐ చీఫ్ మేనేజర్ దినేష్, అన్ని బ్యాంక్ ల కంట్రోలర్లు, జడ్పీ సి ఈ ఒ వివి అప్పారావు, వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, ఇండస్ట్రీయల్ అధికారి సీతారాం, మత్స్యశాఖ అధికారి నాగులు, యస్ సి కార్పొరేషన్ ఏ డి శ్రీనివాస నాయక్, మైనార్టీ అధికారి జగదీశ్వర్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కిశోర బాలికల సమస్యలపై స్పందించాలి

-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

మిర్యాలగూడ, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

కిశోర బాలికల అహార అవసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు ఇతర సమస్యలను వెంటనే స్పందించి సమస్యలపరిష్కారానికి కృషి చేయాలని జిల్లా పాలనాధికారి ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం స్థానిక రైతువేదికలో ఐసిడిఎస్ అధ్వర్యంలోజిల్లా మహిళా సాధికారిక కేంద్రం అధ్వర్యంలో నిర్వహించిన బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ కిశోర బాలికల వ్యక్తిగత పరిశుభ్రతలో ప్రధానమైన రుతుక్రమంపై అవగాహన కల్పిస్తూ ఆసమయంలో వారు తీసుకుంటున్న పౌష్టికాహారం, ఎదుర్కొంటున్నసమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకుంటున్న జాగ్రత్తలు తదితర అంశాలపై అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఐసిడిఎస్ అధికారులుచర్యలు చేపట్టాలన్నారు. మూఢనమ్మకాలను నమ్మరాదన్నారు. అనంతరం జిల్లా సంక్షేమాధికారిణి కృష్ణవేణి మాట్లాడుతూ బాలికలకు సమాజంలో సమస్యలు ఎదురైనప్పుడు ధైర్యంగాఎదుర్కోవాలని, లక్ష్యాన్ని ఎంచుకొని లక్ష్య సాధనలో ప్రణాళిక బద్ధంగా పనిచేస్తూ భవిష్యత్‌కు బంగారు



బాట వేసుకోవాలన్నారు. గుడ్‌యానివర్స్ అనే స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి తబసుమ్ బాలికలకు రుతుక్రమంపై అవగాహన, ఆ సమయంలో తీసుకుంటున్న జాగ్రత్తలపై వివరించారు. ఈ సమావేశంలో మిర్యాలగూడ అర్బన్ సిడిపిఒ అర్.మమత, అర్బి సమన్వయకర్త హరిత, జిల్లా ఉపవైద్య ఆరోగ్యశాఖఅధికారిణి డాక్టర్ గీతావాణి, మండల స్పెలాఫీసర్ దేవ్‌సింగ్, తహశీల్దార్ హరిబాబు, ఎండిఒ శేషగిరిశర్మ, మండల వ్యవసాయాధి కారిదిరావత్ సైదానాయక్, వైద్యాధికారి డాక్టర్ సుచరిత, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు నజీమాబేగం, పద్మ, రాధిక, లీలాకుమారి, సుశీల, హేమా, వాణి, బిసి కవిత, లీగల్ కౌన్సిలర్ గీత, ఉపాధ్యాయులు, జూనియర్ అసిస్టెంట్ రాములు, అంగన్‌వాడీ టీచర్లు, సహాయకులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## ఎండుతున్న పంట పొలాలను కాపాడేందుకు

## ఎస్ ఆర్ ఎస్ పి జలాలు విడుదల

.నూతనకల్.. ఫిబ్రవరి 19 ప్రభాతవార్త.



.ఎండుతున్న పంట పొలాలను కాపాడేందుకే ఎస్సారెస్పీ జలాలు విడుదల చేయడం జరిగిందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ బుధవారం పేర్కొన్నారు .గతంలో 69,71 డిబిఎం కాలువల ద్వారా 1000 క్యూసెక్కుల నీటిని మాత్రమే విడుదల చేయడం జరిగిందని నేడు చివరి ఆయకట్టు వరకు నీరందించేందుకు 1600 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం జరిగిందని తెలిపారు.ఏ ఒక్క రైతు పంట పొలాలు ఎండిపోకూడదని,చివరి ఎకరా భూమి వరకు నీరందేలా అధికారులు జాగ్రత్తలు వహించాలని ఆదేశించారు. రైతులెవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎస్సారెస్పీ కాలువల ద్వారా నీరు సమృద్ధిగా అందించబడుతుందని వారు తెలిపారు.రైతుల కళ్ళల్లో ఆనందం చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు.

## శివాలయంలో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

బీబీనగర్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:



మండలంలోని రహీంఖాన్ గూడ నూతనంగా నిర్మించిన శివాలయంలో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో బుధవారం మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు, నాయకులు గాదె కవిత నరేందర్ రెడ్డి, మల్లగారి శ్రీనివాస్ గుప్తా, మంచాల రవికుమార్, పిట్టల అశోక్ పంజాల బాలరాజ్ గౌడ్, గుంటుపల్లి లక్ష్మీనారాయణ, కొంతం భాస్కర్ గౌడ్, దేవస్థానం కమిటీ చైర్మన్ పంజాల విజయ్ కుమార్ గౌడ్ మాజీ ఉప సర్పంచ్ రాపాక జంగయ్య యాదవ్ఆలయ కమిటీ చైర్మన్ పంజాల విజయ్ కుమార్ గౌడ్,మాజీ సర్పంచ్ గన్నేబోయిన సత్యనారాయణ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు, మక్తల శ్రీశైలం గౌడ్, పంజాల రామారావు గౌడ్, అల్వాల కాటమయ్య గౌడ్, గద్దం రవి, ఎలిమినేటి శంకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణగిరి దేవాలయంలో అద్భుతం

భువనగిరి రూరల్ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:



స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం స్వామివారి బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభించారు. మొదటి రోజున సూర్య కిరణాలు స్వర్ణగిరి శ్రీవారి పాదాలను స్పృశించడం ఒక అద్భుత ఘట్టంగా భావిస్తారని సూర్యుడు కుంభరాశిలో ప్రవేశించిన 7 వరోజున ఉదయం 7 గంటలకు 7 నిమిషాల పాటు స్వర్ణగిరి లో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి పాదాలను సూర్యభగవానుడు తన కిరణాలతో అర్చించడం మహా అద్భుతం అని, ఇలా అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయం లోనూ, నాగలాపురం వేద నారాయణ స్వామివారి ఆలయం లోనూ సూర్యకిరణ స్పర్శ చూసాం గానీ దేవాలయ నిర్మాణ పరిణామ చరిత్రలోనే శ్రీ వేంకటేశ్వర స్వామివారి మూలబింబాన్ని సూర్య కిరణాలు స్పృశించడం ఇదే ప్రథమం అని, వెంకటేశ్వర స్వామి పాదాలపై సూర్యకిరణాలు పడడం ఇది రెండోసారి అని, గత సంవత్సరం ఇదే రోజున సూర్యకిరణాలు స్వామి వారి పాదాలను తాకినట్లు ఆలయ వివాహకులు తెలిపారు. స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యక్ష స్వరూపమైన సూర్య భగవానుని దివ్య కిరణాలు వెంకటేశ్వర స్వామి పాదాలను తాకడం చూడాలని అధిక సంఖ్యలో విచ్చేసిన భక్తులతో గోవింద నామస్మరాలతో మారుమోగినట్లు తెలిపారు.

## విమానగోపుర మహాకుంభాభిషేక సంప్రోక్షణకు రానున్న సీఎం

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

ఈ నెల 23న యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బంగారు విమాన గోపుర మహా కుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచ్చేస్తున్నందున పకడ్బందీగా పటిష్టమైన ఏర్పాట్లు చేపడుతూ పర్యవేక్షణ చేపట్టాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం రోజు యాదగిరిగుట్ట దేవస్థాన కార్యాలయంలో ప్రిన్సిపాల్ సెక్రటరీ జిల్లా కలెక్టర్ హనుమంత రావు, అడిషనల్ డి సి పి లక్ష్మీనారాయణ , ఆలయ ఈ ఓ భాస్కరరావు, సంబంధిత అధికారులతో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఏర్పాట్లు పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ మాట్లాడుతూ ఈ నెల 23 వ తేదీన నిర్వహించే స్వామివారి బంగారు విమాన గోపుర మహా కుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరవుతున్న నేపథ్యంలో పూర్తి భద్రత కల్పించాలని పోలీస్ శాఖ అధికారులకు ఆదేశించారు. ఎమర్జెన్సీ సేవలను అందుబాటులో ఉంచాలని, మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని , సి.పి.ఆర్ చేసే వైద్యులను కూడా అందుబాటులో ఉంచాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు ఆదేశించారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆర్టీసీ వారు అదనపు బస్సులు నడపడంతో పాటు,రోడ్లపై పార్కింగ్ చేయకుండా చూడాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. దైవ దర్శనానికి వచ్చే భక్తులు ఇబ్బంది పడకుండా బారికేడింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యుత్ అంతరాయం లేకుండా , జనరేటర్ లను అందుబాటులో ఉంచుకోవాలని సంబంధిత అధికారులను కోరారు . 23వ తేదీన జరిగే మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ప్రతి శాఖ సమన్వయంతో పని చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జెడ్పిసిఈఓ శోభారాణి, భువనగిరి, చౌటుప్పల్ ఆర్డీఓలు కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి , ఏ సి పి రమేష్,మండల తహసీల్దార్ లు , ఎంపీడీవో లు , మున్సిపల్ కమిషనర్లు , సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ అభివృద్ధికి నిధులు కేటాయించాలి

## -ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త*

పేద మధ్యతరగతి ప్రజల అవసరాలకనుగుణంగా కేంద్ర బడ్జెట్‌ను సవరించి తెలంగాణ అభివృద్ధికి అధిక నిధులు కేటాయి ంచాలనిఎ ంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు.ప్రజా వ్యతిరేక బడ్జెట్‌ను నిరసిస్తూ బుధవారం మిర్యాలగూడ అంబేద్కర్ సెంటర్లో రాస్తారోకో నిరసన ప్రదర్శనచేసి మాట్లాడారు. 50లక్షల 65వేల కోట్ల కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కనీస కేటాయింపులు లేకపోవడం అన్యాయమని ఆరోపించారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు బడ్జెట్ రూపొందించకుండా దోపిడీవర్గాలకు అనుకూలంగా బడ్జెట్ ప్రవేశపెట్టడం సిగ్గుచేటని విమర్శలు చేశారు. అదాని అంబానీ లాంటి కార్పోరేట్ శక్తుల కోసమే కేంద్ర బడ్జెట్అన్నట్లుగా ఉందని, రైతులను కూలీలను కార్మికులను మహిళలను సామాజిక తరగతులను విస్మరించారని పేర్కొన్నారు. దేశానికివెన్నెముకగా నిలిచే వ్యవసాయ రంగాన్ని సంక్షోభం నుండి గట్టెక్కించేందుకు నిధులు పెంచాల్సింది పోయి సబ్సిడీలు తగ్గించారని,




జాతీయ గ్రామీణఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు ఉపాధి దొరకకుండా బడ్జెట్లో కోత విధించారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులుకామ్రేడ్ వల్లెపు ఉపేందర్‌రెడ్డి, వస్కుల మట్టయ్య, గోనె కుమారస్వామి, వరికుప్పల వెంకన్న, వనం సుధాకర్, పెద్దారపు రమేష్, ఎస్‌కె నజీర్,వస్కుల సైదక్క, ఎంసిపిఐ(యు) రాష్ట్ర కమిటి సభ్యులు పోతుగంటి కాశీ, నర్రా ప్రతాప్, వంగాల రాగసుధ, కన్నం సంధ్య, మాస్ సావిత్రి, వెంకన్న, గుండెబోయిన చంద్రయ్య, బాబురావు,గడ్డం నాగార్జున, మాలోతు జాబ్బార్‌నాయక్, రాయబండి పాండురంగం, కంచ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమాన్ని విస్మరించిన బడ్జెట్

*.మాడుగులపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త.*

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ సంక్షేమానికి పూర్తిగా విస్మరించిందని,అన్ని రంగాలకు ప్రాధాన్యత ఇచ్చేలా బడ్జెట్ పున సమీక్షించాలని సిపిఎం మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కేంద్ర కమిటీ మేరకు సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం పాములపాడు సెంటర్లో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ తమకు అనుకూలంగా ఉన్న మద్దతు ఇచ్చిన బీహార్ ఆంధ్రప్రదేశ రాష్ట్రాలకు మాత్రమే ప్రాధాన్యత ఇచ్చారని విమర్శించారు తెలంగాణకు తీరని అన్యాయం చేశారని బడ్జెట్లో తెలంగాణకు నిధులు కేటాయించకపోవడం దారుణం అన్నారు. ప్రధానంగా వ్యవసాయ విద్య వైద్య కార్మిక రంగాలకు తీవ్ర నిర్లక్ష్యం చేశారని దీనివలన భవిష్యత్తులో ఈ రంగాలలో ఆధారపడిన వారు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పేద ప్రజల



సంక్షేమం కోసం బడ్జెట్లో అధిక నిధులు కేటాయించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కార్పొరేట్లకు రాయితీలు ఇస్తూ పేద ప్రజలపై భారాలు మోపే విధంగా బడ్జెట్ ఉందని ఆరోపించారు. కేంద్ర బడ్జెట్ పై ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం అయితగాని విష్ణు,తంగెళ్ళ నాగమణి,చింతచర్ల శ్రీను,పిండి వెంకట్ రెడ్డి,తంగెళ్ళ శ్రీనివాస్ రెడ్డి,రవీందర్ రెడ్డి,వర్మరాములు,వెంకట్ రెడ్డి,చింతచెర్ల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## టీయూపిఎస్ అభ్యర్థి ని గెలిపించండి

*మాడుగులపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త*

.ఉమ్మడి, నల్లగొండ వరంగల్ ఖమ్మం శాసన మండలి ఉపాధ్యాయ నియోజకవర్గం. (టీయూపిఎస్ ) తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘాల ఉమ్మడి ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి ని, మొదటి



ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని, మండల బీజేపీ అధ్యక్షులు ఇంటికాల జాన్ రెడ్డి ఆధ్వర్యంలో, ఇందుగుల, మాడుగులపల్లి పాఠశాల ఉపాధ్యాయులను విరామ సమయం లో కలసి ఓటును అభ్యర్థించిన బీజేపీ నాయకులు. ఈ కార్యక్రమ బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా నాయకులు వెంకట్ రెడ్డి, బీజేపీ జిల్లా కార్యనిర్వాహక సభ్యులు బొమ్మకంటి నర్సింహా, దారమళ్ళ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## స్వపరి పాలన దినోత్సవం లో అలరించిన చిన్నారులు

*.మాడుగులపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాత వార్త*

.బుధవారం నాడు మండలం లోని,ధర్మపురం లోని,మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల శాంతినగర్ నందు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ముఖ్యమంత్రిగా మొహమ్మద్ రహమత్ అలీ, కలెక్టర్ గా మహమ్మద్ అలియా తబస్సుం, జాయింట్ కలెక్టర్ గా ఎస్ . నీరజాక్షి,డిఈఓ గా డి . భవ్య శ్రీ, డిప్యూటీ డిఇఓ గా సి ఎచ్ . మహేశ్వరి, ఎంఈఓ గా బి . యామిని, ఎచ్ ఎమ్ గా కే . రిషిత, సర్పంచ్ గా ఎండీ . అర్మాన్ అలీ తమ నైపుణ్యాలను ప్రదర్శించడం జరిగింది. ఈ స్వపరిపాలన దినోత్సవం లో పాఠశాల ఎచ్ ఎమ్. దయాకర్, ఉపాధ్యాయులు ఎండీ ఇంతియాజ్, బి . వీరబాబు గార్లు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జ్ఞాపికలు, బహుమతులను అందించడంతోపాటు విద్యార్థులకు అందచేశారు.భవిష్యత్తులో బాగా కష్టపడి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించడం జరిగింది.



## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి

*మాడుగులపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త*

.మండల కేంద్రంలోని, బీజేపీ పార్టీ కార్యాలయం నందు ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్ర పటానికి పూలమాల వేసిన, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ఇంటికాల జాన్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దాదాపు 1630



సంవత్సరం లో భారత దేశాన్ని పరిపాలించిన మరాఠ మహారాజ్ ఛత్రపతి శివాజీ, అయన దేశంలో హిందువులపై జరుగుతున్న దాడులను అరికట్టి, మొగలు ల నుంచి, హిందూ దేవాలయాలను కాపాడి, హిందూ మత సంరక్షణ కై కంకణం కట్టుకున్న ఏకైక రాజు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని, అయన పేరును సువర్ణ అక్షరాలతో లిఖించదగిన వీరుడు, ధీరుడు ఛత్రపతి, అన్ని మతాలను సమానంగా చూసిన ఏకైక రాజు, భారత దేశాన్ని పాలించిన రాజులలో, హిందూ మత వ్యాప్తి కోసం, సంరక్షణ కోసం పోరాడిన ధీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని కొనియాడారు. కార్యక్రమం వారి వెంట బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బొమ్మకంటి నర్సింహా, జిల్లా కిసాన్ మోర్చా నాయకులు వెంకట్ రెడ్డి, మండల సోషల్ మీడియా ఇంచార్జి దారమళ్ళ నాగరాజు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## పాఠశాలకు మైక్ సెట్ బహు కరణ.

*త్రిపురారం. ప్రభాతవార్త:*

మండలంలోని దుగ్గేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు దాతలు వరికె నాగభూషణం( ఏసిపి ట్రాఫిక్ శంషాబాద్) వరికె అంజిబాబు(లీనీలి ప్రధానోపా ధ్యాయులు) లు బుధవారం మైక్ సెట్ బహుకరించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిన్నెర



బాబురావు తెలిపారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ తమ స్వగ్రామంలో తమకు చిన్న నాడు విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలకు తమ వంతుగా ఏదో సహకారం చేయాలని సంకల్పంతో పేద, మధ్యతరగతి విద్యార్థుల సౌకర్యార్థం తమ తండ్రి పెద్ద లక్ష్మయ్య జ్ఞాపకార్థం తల్లి అంతమ్మ ఆధ్వర్యంలో రూ 25,000/ విలువగల మైక్ సెట్ బహుకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దశరథ, మజ్జిగపు కరుణాకర్ రెడ్డి తదితరులున్నారు

మిర్యాలగూడ వార్త

## ఛత్రపతి స్ఫూర్తితో హిందువులు సంఘటితం కావాలి

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త*




ఛత్రపతి శివాజీ మహారాజ్ స్ఫూర్తితో హిందువులంతా సంఘటితం కావాలని హిందూవాహిని ప్రముఖ్ హిందువాహిని శ్రీధర్‌జీ అన్నారు.బుధవారం ఛత్రపతి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని హిందూవాహిని అధ్వర్యంలో శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిమాట్లాడారు. 500 ఏళ్ల క్రితం విదేశీ ముస్కర ఆక్రమణల నుండి దేశాన్ని కాపాడిన శివాజీ మహారాజ్ స్ఫూర్తిని హిందువులు పునికిపుచ్చుకొని సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలకు శివాజీ గొప్పతనాన్ని తెలపాలని కోరారు. అనంతరం పట్టణంలో భారీ ర్యాలీనిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందూ వాహిని జిల్లా అధ్యక్షులు పెద్దబోయిన రామకృష్ణ, నాయకులు సాధినేని శ్రీనివాస్‌రావు, బంటు సైదులు, పెద్దబోయిన వెంకటరమణ, బంటు గిరి, ఎల్ల రమేష్, రేపాల పురుషోత్తంరెడ్డి, చిల్లంచర్ల అభి, గూడూరు శ్రీనివాస్‌రావు,మధు, శివ, జగన్, అజయ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు పండ్లు పంపిణీ చేసిన తహశీల్దార్

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త*



మిర్యాలగూడ తహశీల్దార్ హరిబాబు తన చిన్న కుమార్తె స్నికిత పుట్టిన రోజు పురస్కరించుకొని బుధవారం పట్టణంలోని ఏరియాఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం లయన్స్‌క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ అధ్వర్యంలో రెండు యూనిట్ల రక్తాన్ని రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంతో తహశీల్దార్లు జవర్‌లాల్, సురేష్‌కుమార్, ఎంఇఓ బాలాజీనాయక్, ఆర్ఐలు ఠాగూర్ రామకృష్ణ, సత్యనారాయణ, లయన్స్‌క్లబ్‌సభ్యులు లింగయ్య, బిఎంనాయుడు, పరమేష్, మురహరి, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా కేంద్రం ఏర్పాటు

### ఏఓ సైదానాయక్

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త*

రైతుల సౌకర్యార్థం మిర్యాలగూడ పట్టణంలోని రైతువేదికలో రైతు భరోసా కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు మిర్యాలగూడ మండల వ్యవసాయాధికారిదీరావత్ సైదానాయక్ తెలిపారు. మండల పరిధిలోని రైతులు రైతు భరోసా పథకం లబ్దిలో ఇబ్బందులు ఉన్నట్లయితే కేంద్రంలో ఫిర్యాదుచేసి సాయం పొందవచ్చునన్నారు. రైతులు తమ సమస్యలపై నేరుగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. అయన వెంట ఏఈఓ రమ్య, షఫీ, రమేష్‌నాయక్‌లున్నారు.



## నాడు దానం ఇచ్చిన భూములను నేడు తీసుకోవడం సరికాదు

నేరేడుచర్ల, ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త)

నేరేడుచర్లమండలంలోని ఫత్తేపురం గ్రామ శివారులో గత 70 సంవత్సరాల క్రితం దానం ఇచ్చిన భూములను నేడు వారి కుటుంబ సభ్యులు తిరిగి తీసుకోవాలని ప్రయత్నించడం సరికాదని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు అన్నారు. బుధవారం ఫత్తేపురం గ్రామంలోని సర్వేనెంబర్ 249, 258 లో నిర్మించిన ఇండ్లను సీపీఎం బృందంతో కలిసి తిరిగి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రెండు సర్వే నెంబర్లలో సుమారు 150 మంది దళితులకు గత ప్రభుత్వాలు ఇండ్లు నిర్మించి ఇచ్చారని అన్నారు. 1986లో తెలుగుదేశం ప్రభుత్వం 70 గృహాలు, 2004 లో కాంగ్రెస్ ప్రభుత్వం 80 గృహాలు నిర్మించి ఇవ్వగా దళితులు, బహుజనులు వాటిల్లో నివాసం ఉంటూ గ్రామ పంచాయతీకి సైతం పన్ను చెల్లిస్తున్నారని అన్నారు. కోట్లాది రూపాయలు



కేటాయించి సీసీరోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ సౌకర్యం కల్పించారని తెలిపారు. నాడు దానం ఇచ్చిన భూమిని ఇప్పుడు వారి కుటుంబ సభ్యులు వచ్చి కోర్టు ద్వారా నోటీసులు ఇప్పించడం సరికాదన్నారు. వెంటనే వారు ఉపసంహరించుకోకపోతే సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కోదమగుండ్ల నగేష్, సీపీఎం మండల కార్యదర్శి సిరికొండ శ్రీను, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు మర్రి నాగేశ్వరరావు, నాయకులు సోమయ్య, వెంకటయ్య, శ్రీదర్, దేవయ్య, శ్రీను, సైదులు, వెంకయ్య, బిక్షం, మల్లారెడ్డి, శేఖర్ రెడ్డి, సత్యం తదితరులు పాల్గొన్నారు

## సైబర్ నేరాలపై అవగాహన అవసరం

హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 19, (ప్రభాత వార్త :



మొబైల్ ఫోన్లు వాడకం పెరిగిన తర్వాత సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని అందరూ సైబర్ మోసాలపై అవగాహన పెంచుకొని వాటి బారిన పడకుండా జాగ్రత్త వహించాలని ఎస్సై జి ముత్తయ్య అన్నారు. జిల్లా ఎస్పీ గ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు సిఐ చరమంద రాజు గఆధ్వర్యంలో హుజూర్ నగర్ పట్టణంలోని డి బి స్కూల్ లో విద్యార్థులకు సైబర్ నేరాలు, రోడ్డు భద్రత ఇతర విషయాలపై అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై జి ముత్తయ్య మాట్లాడుతూ ఆండ్రాయిడ్ మొబైల్స్ కొచ్చే బ్లూ లింకులు ఓపెన్ చేయ వద్దని, అపరిచిత కాల్స్ నమ్మవద్దని అన్నారు. వాహనాలు పెరిగి ట్రాఫిక్ లో రోడ్డు భద్రత నియమాలు పాటించి ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్త పడాలి అన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని డ్రగ్స్ గంజాయి అమ్మే వారి సమాచారం తెలిస్తే పోలీస్ వారికి తెలపాలన్నారు. అమ్మాయిలను ఈవ్ టీజింగ్ ర్యాగింగ్ చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు అన్నారు. రాబోయే పదో తరగతి పరీక్షలు మంచిగా రాసి ఉత్తీర్ణ కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కె.వి ప్రసాద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## మిర్చి రైతులకు మద్దతు ధర కల్పించి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

చింతలపాలెం ( ప్రభాత వార్త)

ఫిబ్రవరి 19: మిర్చి పంటను పండించిన రైతులకు ప్రభుత్వం మద్దతు ధర కల్పించి రైతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు సంఘం తె లంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి అన్నారు..బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాల్లో తహసీల్దార్ సురేందర్ రెడ్డికి తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్చి రైతులు ఆరు కాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు రాక రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మిర్చి పంటను దాచుకోవడానికి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు లేక రైతులు తప్పక ప్రైవేట్ గిడ్డంగులను ఆశ్రయిస్తున్నారన్నారు.. దీనితో గిడ్డంగుల యాజమాన్యాలు బస్తాకు ఇష్టానుసారంగా రేట్లను పెంచి రైతులపై గుదిబండ మోపుతున్నారని తెలిపారు..రైతులు లక్షలు రూపాయలు పెట్టుబడి పెట్టి పంటను పండించుకొని అమ్ముకునే సమయానికి ధరలు పతనమవ్వడంతో రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు..మిర్చి రైతుల గోడు ప్రభుత్వం పట్టించుకోకుండా కాల యాపన చేస్తుందన్నారు..మిర్చి ధర పతనం కావడంతో రాష్ట్రంలో రైతులు ఆత్మహత్యకు పాల్పడుతున్నారన్నారు.. చనిపోయిన రైతులకు నష్ట పరిహారం ఇచ్చి ఆ కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గిడ్డంగుల యాజమాన్యాలను సమావేశ పరచి రైతులతో చర్చించి గోదాం కిరాయిలు తగ్గించాలని వినతి పత్రంలో పేర్కొన్నామని తెలిపారు ..ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు కందుల సుందరమలేశ్వర్ రెడ్డి, కార్మిక సంఘం జిల్లా నాయకులు వట్టేపు సైదులు, తెలంగాణ రైతు సంఘం మండల నాయకులు జంగాల పుల్లయ్య, ఎరబోలు గోవిందరెడ్డి, జానిమీయ, వెంకన్న, మబ్బులు, మంగయ్య. భాస్కర్ రెడ్డి. ఖాముస్లు. అధిక సంఖ్యలో రైతుల పాల్గొన్నారు

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నేరేడుచర్ల ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలంలోని పలు ప్రాంతాలలో ఈనెల 20న విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతున్నట్లు నేరేడుచర్ల ట్రాన్స్ కో ఇంచార్జ్ ఏఈ పందిరి శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దిర్శించర్ల 33 కె.వి సబ్ స్టేషన్, ముకుందాపురం సబ్ స్టేషన్ లలో మరమ్మతులు చేపడుతున్న కారణంగా ఆయా సబ్ స్టేషన్ పరిధిలోని ప్రాంతాలలో ఉదయం 10 గంటల నుండి 1 గంటల వరకు అలాగే దిర్శించర్ల సబ్ స్టేషన్ లోని ఎల్లాపురం 11 కేవీ ఫీడర్ పరిధిలోని ప్రాంతాలలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ వినియోగదారులు, రైతులు సహకరించాలని కోరారు.

## ఇండిగో సేవా ఉత్సవ్ సహకారంతో దిర్శించర్ల పాఠశాలకు పెయింటింగ్

నేరేడుచర్ల ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



నేరేడుచర్ల మండలం దిర్శించర్ల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు ఇండిగో సేవ ఉత్సవ్ సౌజన్యంతో పాఠశాల మొత్తం రెండు లక్షల రూపాయల వ్యయంతో పెయింటింగ్ వేశారు, నేరేడుచర్ల లోని వెంగమాంబ ట్రేడర్స్ పచవ వెంగళరావు బ్రదర్స్ సూచనల తో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనియన్ 40 మంది పెయింటర్స్ ఉచితంగా పాఠశాల భవనం మొత్తం పెయింటింగ్ వేశారు, ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలోమండల విద్యాధికారి పి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు స్వచ్ఛంద సంస్థలు వ్యాపార సంస్థలు అందజేస్తున్న సౌకర్యాలు అభినందనీయమని, వీటిని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు సక్రమంగా విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరాలని పిలుపునిచ్చారు, ఇండిగో సేవ ఉత్సవ మేనేజర్ సాగర్ మాట్లాడుతూ మారుమూల ప్రాంత పాఠశాలను అభివృద్ధి చేయడమే ఇండిగో పెయింటింగ్ కంపెనీ లక్ష్యం అని అన్నారు, పేద పిల్లల ముఖములో ఆనందం చూడటమే కంపెనీ ఉద్దేశం అని ఇంకా ఇలాంటి పాఠశాలలు ఎక్కడైనా ఉంటె మా దృష్టికి తెస్తే సహకరిస్తామని పేర్కొన్నారు, ఈ సమావేశంలో ఎండిఒ సోమ సుందర్ రెడ్డి, ఇండిగో సేవ ఉత్సవ్ సేల్స్ అధికారి జీవన్, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానఉపాధ్యాయులుబట్టుమదు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మామిళ్ల శ్రీనివాసరెడ్డి, అంబేద్కర్ పెయింటింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు వరాల సైదులు, గౌరవ అధ్యక్షుడు పంగా వెంకన్న,పాఠశాల చైర్మన్ కిరణ్మయి ఉపాధ్యాయులు నాగవాణి స్వాతి చల్ల ప్రభాకర్ రెడ్డి సంధ్య పాఠశాల సిబ్బంది అంజయ్య మాధవి పాల్గొన్నారు.

## ఘనంగా సామ్రాట్ చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

నేరేడుచర్ల ఫిబ్రవరి 19 ప్రభాతవార

ధైర్యానికి దేశభక్తికి వీరత్వానికి దైవభక్తికి కి మారుపేరైన చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని బుధవారం సాయంత్రంనేరేడుచర్లలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రధాన కూడలి వద్ద ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో కాల్వ సైదులు, సరికొప్పుల నాగేశ్వరరావు, కొణతం నాగిరెడ్డి, జింకల భాస్కర్, దేవిరెడ్డి నాగిరెడ్డి, రాము , బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎడవల్లి అరుణ్, అనిల్ కుమార్, వెంకటేశ్వర్లు, సంకలమద్ది మధు, చారగుండ్ల సైదులు, శేఖర్, తాళ్లూరి రమేష్, మెట్టు మధు, మెట్టు శ్రీను, కదారి ఎల్లయ్య, ఉప్పల్లి ప్రవీణ్, పల్లెపంగు, వీరబాబు, జూలూరి అశోక్, ఉరిమళ్ళ రామమూర్తి, నరి నాయక్, కాలం నాగయ్య, అంబటి నాగేశ్వరరావు చింతకుంట రాజేష్ రెడ్డి , ఏమిరెడ్డి శంకర్ రెడ్డి, శ్రీరాములు, కాంపెల్లి నారాయణరెడ్డి, మోహన్ రెడ్డి, ఇంటి రవి,చక్కా లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు




## ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్ కు మద్దతి ఇచ్చి గెలిపించాలి

హుజూర్ నగర్ టౌన్, 5ఫిబ్రవరి 19, ప్రభాత వార్త :



నల్గొండ ఖమ్మం వరంగల్ టీచర్స్ ఎమ్మెల్సీ గా పోటీ చేస్తున్న బీసీ అభ్యర్థి పూల రవీందర్ కు అన్ని వర్గాలు మద్దతు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అపెక్స్ కమిటీ కన్వీనర్ సర్దార్ పుట్టం పురుషో త్తమరావు,హిందూ బిసి మహాసభ జాతీయ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర రావు పటేల్ , హిందూ బిసి మహాసభ రాష్ట్ర అధ్యక్షులు పర్వతం సతీష్ కుమార్ లు పిలుపునిచ్చారు. గురువారం హుజూర్ నగర్ పట్టణంలోని టౌన్ హాల్లో మున్నూరు కాపుల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ బీసీలు ఈ దేశంలో అనేక రంగాల వెనుక బడి ఉన్నారని రాజ్యాధికార సాధనలో తమ వాటాన్ని సాధించడం కోసం బీసీలు పోరాడుతున్నారని స్వాతంత్రం వచ్చి ఎన్నో ఏళ్లు గడిచిన బీసీలకు న్యాయం జరగలేద న్నారు. కుల గణన పేరుతో బీసీలను తక్కువ చూపే ప్రయత్నం జరుగుతుందని ఈ కుట్రను బీసీ ఐక్య ఉద్యమాలతో అడ్డుకట్ట వేయాలన్నారు బీసీలంతా సమిష్టిగా కలిసి రాజ్యాధికార వాటా కోసం ఉద్యమించాలని అందులో భాగంగానే టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి అయిన బడుగు బలహీన వర్గాల సామాజిక వర్గానికి చెందిన పూల రవీందర్ ను అన్ని వర్గాలు ఆదరించాలని అత్యధిక మెజార్టీతో గెలిపించి బీసీల సత్తా చాటాలన్నారు. టీచర్స్ ఎమ్మెల్సీ ఓటు ఉన్న ప్రతి ఒక్కరిని కలిసి పూల రవీందర్ కు ఓటు వేసే విధంగా కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ పట్టణ మున్నూరు కాపు సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ధూళిపాల శ్రీనివాస్, రాయల వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు లు కోల నాగేశ్వరరావు నియోజ కవర్గ నాయకులు పాలేటి రామా రావు, ఆకుల రాము, మేకల సైదయ్య, రామిశెట్టి రాము న్యాయవాది కాలువ శ్రీనివాస రావు, కొట్టు శేఖర్ సందీప్, బండి నాగేశ్వరరావు, కొట్టు మోహనా వు, గనిపిశెట్టి సత్యనారాయణ, కాల్వ పెద్ద వెంకటేశ్వరరావు ఇతర మున్నూరు కాపు సంఘం నేతలు పాల్గొన్నారు.

## పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యం

నేరేడుచర్ల, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి పున్నానాగిని అన్నారు. బుధవారం స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని మహాత్మ జ్యోతిరావుపూలే గురుకుల పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి న సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటించాలని సూచించారు,విద్యార్థులు ఏదైన తినే సమయంలో చేతులను సబ్బుతో శుభ్రం చేసుకోవాలని, తప్పనిసరిగా వ్యక్తిగత శుభ్రతను పాటించాలని కోరారు. 16 మందికి చెందిన విద్యార్థుల రక్త నమూనాలు సేకరించి 33 మంది విద్యార్థులు జలుబు, దగ్గు ఉన్నట్లు గుర్తించారు. వారికి కావాల్సి న ముందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నిషియన్ శారద, హెల్త్ అసిస్టెంట్ జిఎం నర్సయ్య, ఆశాల విజయరాణి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరడం ఖాయం

*భువనగిరి రూరల్ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త*

:త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయుల సహకారంతో కాషాయ జెండా ఎగరవేస్తామని బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. బుధవారం బిజెపి మండల అధ్యక్షులు చీర్క సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి మండల పరిధిలోని అనంతరం, హనుమపురం, బిన్ తిమ్మాపురం, బస్వాపురం, వివిధ గ్రామాల పాఠశాలలలోఉపాధ్యాయులను కలిసి బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజార్టీ తో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా అశోక్ గౌడ్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల్ని పరిష్కరించడానికి పోరాటం చేసే వ్యక్తిని గెలిపించాలని,దేశం లోని మధ్యతరగతి, బడుగు వర్గాల గురించి ఆలోచన చేసే పార్టీ బీజేపీ అని పన్నెండు లక్షల వరకూ పన్ను రాయితీ కలిపించి పేద వర్గాలను ఆదుకున్నది ప్రధానిమోడీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో



జిల్లా మాజీ అధ్యక్షులు పాశం భాస్కర్, అసెంబ్లీ ప్రబారి ఒట్టుపల్లి శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ చంద మహేందర్ గుప్తా, ఏలే చంద్రశేఖర్, బొట్టు కృష్ణ, బీజేపీ ప్రధాన కార్యదర్శి లు నాగు వినోద్ కుమార్, మాటూరి అనిల్, బూరుగు మణికంత, వడ్డెబోయిన వెంకటేశం, బబ్బూరి సురేష్, మచ్చ శంకర్, జ్ఞానేశ్వర్, సాధినేని ఉపేందర్, నవీన్, తోటకూర వెంకటేష్, గజ్జి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల కరపత్రికలను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే

*బీబీనగర్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:*



మండలంలోని చిన్న రావులపల్లి గ్రామంలో గల శ్రీ రామలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల కరపత్రాలను బుధవారం మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు, నాయకులు మల్లగారి శ్రీనివాస్ గుప్తా, పబ్బతి రాంప్రసాద్, గోరుకంటి బాలచందర్, కొలను దేవేందర్ రెడ్డి, బద్దం శేఖర్ రెడ్డి, గుంటుపల్లి లక్ష్మీనారాయణ, కొంతం భాస్కర్ గౌడ్, సోం రమేష్, సోమారం చంద్రయ్య, మద్దూరి జంగయ్య, గూదే శ్రీశైలం, సోమారం శంకర్, కొమిరె శ్రీకాంత్, అంబెపు శివుడు, బాలరాజు, బెజవాడ సతీష్, వడకాల శివ తదితరులు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ మహారాజ్ 395 వ జయంతి వేడుకలు



*మోత్కూర్ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త*

చత్రపతి శివాజీ మహారాజ్ 395 వ జయంతి వేడుకలను మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో అనాజిపురం గ్రామంలో శివాజీ యూత్ విగ్రహ ప్రతిష్ట ఏర్పాటు కమిటీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద చత్రపతి శివాజీ పటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు హిందూ హృదయ సామ్రాట్ ధర్మ పరిరక్షణలో వీర విరాట్ 17 ఏళ్లకే శత్రువు వెన్నులో వణుకు పుట్టించిన యోధుడు ఛత్రపతి శివాజీ అని బిజెపి జిల్లా కోశాధికారి గుజ్జా సోమా నరసయ్య అన్నారు బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు గూడె మధుసూదన్ యాదవ్ జిల్లా అధికారి ప్రతినిధి గౌరు శ్రీనివాసు పోచం సోమయ్య గుంటి సతీష్ శివాజీ విగ్రహ ప్రతిష్ట ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కాంభోజు మహేందర్ బిర్లాపాటి గోవర్ధన్ రెడ్డి కోమటి మచ్చగిరి జంగ శ్రీను చెడే చంద్రయ్య కూరెళ్ళ కుమారస్వామి బయని గిరి చేతరాశి వెంకన్న కనుక రాజు మోరిగాల వెంకన్న సొల్లేటి నరేష్ చేతరాశి వెంకన్న జిట్ట నరేష్ కోమటి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు

## నేడు విద్యుత్ సరఫరా బంద్

*మోత్కూర్ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త*

మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో మరియు కొండగడప ఆరెగూడెం గ్రామాలలో గురువారం విద్యుత్ సరఫరా ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నిలిపివేయడం జరుగుతుందని మోత్కూర్ ఏ ఈ ప్రభాకర్ రెడ్డి తెలిపారు మోత్కూర్ సబ్ స్టేషన్ లో మరమతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని వినియోదారులు గమనించి సహకరించవలసిందిగా కోరారు

## ప్రధానమంత్రి బీమా పథకాలను సద్వినియోగం చేసుకోండి

*ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:*



రైతుల కోసం ప్రభుత్వం అందిస్తున్న ప్రధాన మంత్రి బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ ప్రశాంత్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో కోఆర్డినేటర్ కె జగదీష్ కుమార్ డిజిటల్ లావాదేవీలపై, బీమా పథకాలపై, ఆర్థిక రక్షణ ఉపయోగాలపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. తీసుకున్న రుణాలను సకాలంలో తిరిగి చెల్లించినప్పుడే కొత్తవారికి ఇచ్చే ఇచ్చే అవకాశం ఉంటుందని చెప్పారు. ప్రధానమంత్రి జీవనజ్యోతి, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన తదితర బీమా పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా డిజిటల్ లావాదేవీలు చేయడంతోపాటు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్వాతి, నిరూప, కిరణ్మయి, మహేష్, రత్నమాల, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి

ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 18 ప్రభాత వార్త: మండల కేంద్రంలోని శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ 396 వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు



అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భరత జాతి వీరత్వానికి,స్వధర్మ పరిరక్షణకు ప్రతీక,తరతరాలకు ప్రేరణగా నిలిచిన మరాఠా యోధుడు అన్నారు.ఈ కార్యక్రమంలో యువజన మండలి అధ్యక్షులు కోరే మల్లేష్, ప్రధాన కార్యదర్శి మజ్జిగ నరేష్, రాచమల్ల సత్తయ్య ,రంగ శ్రీను, యువజన మండలి సభ్యులు దిగోజు శ్రీనివాసచారి,కోరే పాండు, పంగ కుమార్, తవిటీ నరసింహ,కోరే అశోక్,యాస మురళీ,తొండల నాగరాజు,బొడ్డు నరేందర్,చెరుకు మధు,లోడి మధు,తొండల అనిల్,పంజాల రాజు,లోడి మహేష్,కోల మనోజ్,పెంట అనిల్, చేపురి సోమేశ్వర్ సాయి,డబ్బేటి శివ,పంజాల వివేక్,నాతి సాయి ప్రసాద్,మరాఠి దుర్గరాజు,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి వార్త



## కళ్యాణ మహోత్సవ పత్రిక ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వీరేశం

*రామన్నపేట, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త*



మండలంలోని నిదానపల్లి గ్రామంలో వెలసి ఉన్న చిన్న శ్రీశైలం, శ్రీ స్వయంభు శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రికను బుధవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం వారి క్యాంపు కార్యాలయం వద్ద ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు సత్యనారాయణ శాస్త్రి ఉత్సవ కమిటీ చైర్మన్ సల్లా భిక్షం యాదవ్ రామన్నపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి తాజా మాజీ సర్పంచ్ గుత్తా నర్సిరెడ్డి మదర్ డైరీ డైరెక్టర్ మందడి ప్రభాకర్ రెడ్డి మాజీ సర్పంచ్ కొండా బుచిబాబు వర్కాల మొగులయ్య కొండగట్టు శేఖర్ దయ్యాల బిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు

## మందకృష్ణ మాదిగను సన్మానించిన నాయకులు

*రామన్నపేట, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త*



ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ పద్మశ్రీ అవార్డు వచ్చిన సందర్భంగా బుధవారం స్థానిక నేతలు ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లా స్వామి మండల అధ్యక్షుడు వీర్లపల్లి మల్లయ్య ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగను కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు వారి వెంట మాజీ ఎంపీపీ కక్కిరిని ఎల్లమ్మ విజయ్ ఎంఆర్పిఎస్ మాజీ అధ్యక్షుడు కక్కిరేణి పాపయ్య మారయ్య నకిరేకంటి రవి కక్కిరేణి రవి బందెల నరసింహ చిన్న సైదులు నల్ల అరుణ్ తదితరులు పాల్గొన్నారు

## విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

*బీబీనగర్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:*



మండలం, రహీంఖాన్ గూడ , అన్నవరం గ్రామంలో నూతన శివాలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోళి పింగల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్ లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించి గుడి నిర్మాణానకి సహకరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో తూపల్లి రవి కుమార్ రెడ్డి, మంచాల రవి కుమార్, తాళ్ళ శ్రీనివాస్ గౌడ్, నోముల రామ్ రెడ్డి, మక్తల శ్రీశైలం గౌడ్ , రావుల నవీన్ కుమార్, కాసుల రఘు గౌడ్ , మంచాల కుమార్, మంచాల నరహరి, పంజాల బాలరాజ్, పంజాల భుజంగా రావు, కాటమయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

# రెండు కోట్లతో బంజారా భవన్ నిర్మాణానికి కృషి చేస్తా

## ఎమ్మెల్యే మందుల సామిల్

*తుంగతుర్తి.ఫిబ్రవరి19. ప్రభాతవార్త*



తుంగతుర్తి నియోజకవర్గంలో సంతు సేవాలాల్ మహారాజ్ బంజారా భవన్ రెండు కోట్లతో నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు తుంగతుర్తి నియోజకవర్గం సంతుసేవాలాల్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సంతు సేవాలాల్ మహారాజు జయంతి ఉత్సవాలు భోగ్ బండా రో కార్యక్రమానికి తుంగతుర్తిమండల కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాల్ లో బుధవారం నిర్వహించిన సంతు సేవాలాల్ 286వ జయంతి ఉత్సవాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంతు సేవాలాల్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం అభినందనీయమని సంతు సేవాలాల్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు సేవాలాల్ మహారాజ్ గొప్ప ఆధ్యాత్మికవేత్త అని బంజారాల భగవత్ స్వరూపం సంతు సేవాలాల్ మహారాజ్ అని అన్నారు గిరిజనులంతా భక్తితో కొలుచుకునే సంతుసేవాలాల్ గొప్ప ఆధ్యాత్మికవేత్త,సంఘ సేవకుడని కొనియాడారు ప్రతి గిరిజన బిడ్డ ఆయన బోధనల ప్రకారం నడుచుకోవాలని ప్రతి యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు సంతు సేవాలాల్ బంజారాల జాతి కోసమే కాకుండా అన్ని జాతులకు ఆయన మార్గదర్శకం చూపారని అన్నారు బ్రిటిష్ పాలకుల మత ప్రచారం వల్ల ఇబ్బందులకు గురైన బంజారా జాతిని సన్మార్గంలో నడిపించేందుకు హైందవ ధర్మం గొప్పతనం విశిష్టతలను తెలియజేయడానికి అవతరించిన గొప్ప మహారాజ్ సంతు సేవాలాల్ అని అన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ దయానంద్ ఎంపీడీవో శేష్ కుమార్ డి టి డి ఓ శంకర్. తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ తుంగతుర్తి నియోజకవర్గ సేవలాల్ అధ్యక్షుడు ఆంగోతు సోముల నాయక్.ఉపాధ్యక్షుడుగుగులోతు కాల్ రామ్. గుగులోతు రాజారాం. ధరావత్ జమిలాల్. గుగులోతు కృష్ణ నాయక్.లకావత్ శ్రీను నాయక్.లకావత్ నరసింహ.గుగులోతు సుధాకర్. ఆంగోత్ బాలకృష్ణ.బెల్లం భాస్కర్. లకావత్ రవి తదితరులు పాల్గొన్నారు

## కోలాట బృందాలను అభినందించిన ఎమ్మెల్యే

*నూతనకల్: ఫిబ్రవరి 19 ప్రభాతవార్త...*



తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో బుధవారం నిర్వహించిన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాల్లో భాగంగా బుధవారం బక్క హేమ్లా తండ గ్రామ పంచాయతీలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గుగులోతు కృష్ణా నాయక్ ఆధ్వర్యంలో ని కోలాట బృందం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పట్టణంలో నిర్వహించిన జయంతి ఉత్సవా ర్యాలీలో మహిళలు చేసిన కోలాటం నృత్యాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. గ్రామీణ ప్రాంత కళను ప్రదర్శించిన శ్రీ దండు మైసమ్మ తల్లి, శ్రీ ఆంజనేయ కోలాట బృంద సభ్యులను తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సమేల్ ప్రత్యేకంగా అభినందించారు. శ్రీ సంత్ సేవాలాల్ మహారాజా జయంతికి మండలంలోని లంబాడి ఉత్సవ కమిటీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లారు. సేవాలాల్ మహారాజ్ కు నిర్వహించిన బోగ్ బండార్ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు శంకర్ నాయక్, లవకుశ నాయక్, రాజు నాయక్, దామోదర్ నాయక్, భాన్య నాయక్, వీరన్న నాయక్, జలంధర్ నాయక్, నాగు నాయక్, రవి నాయక్, రమేష్, వెంకన్న, సీతారాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పంటలు ఎండుతున్నా పారని ఎస్సారెస్పీ జలాలు

*.నూతనకల్.... ఫిబ్రవరి 19 ప్రభాతవార్త.*



..పంటలు ఎండుతున్నా ఎస్సారెస్పీ జలాలు రాకపోవడంతో మండల రైతులు ఆందోళ నచెందుతున్నారు.వేసవిలో వరి పంట వేసిన రైతులు ఎక్కువ శాతం ఎస్సారెస్పీ కాలువ నీటిపై ఆధారపడి యాసంగి వరి సాగు చేస్తారు.కాగా ప్రతి సంవత్సరం ఎస్ ఆర్ ఎస్ పి జలాలు పంట పూర్తయ్యే వరకు వచ్చేవి.ఈ సంవత్సరం పంట పొట్ట దశలో ఉన్నప్పుడే నీరు రాకపోవడంతో పంట పొలాలు ఎండుతున్నాయని రైతులు బుధవారం ఎర్రపహాడ్ ఎక్స్ రోడ్డు వద్ద సూర్యాపేట దంతాలపల్లి ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ యాసంగి పంటకు ఎక్కువగా ఎస్సారెస్పీ నీటిపై ఆధారపడి పంట సేద్యం చేయడం జరుగుతుందని, మండలానికి వచ్చే ఎస్సారెస్పీ నీళ్లు అందకపోవడంతో పాటు ఉన్న బోర్లు,బావులు ఎండిపోయి నీళ్ల సరిగ్గా రాకపోవడంతో పొట్టకు వచ్చిన వరి పంట ఎండిపోతుందని తమ గోడును వ్యక్తం చేస్తూ ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు.ఇప్పటికైనా అధికారులు,నాయకులు స్పందించి వెంటనే ఎస్సారెస్పీ నీటిని పూర్తిస్థాయిలో అందించాలని చివరి ఆయకట్టు వరకు అందేలా తగిన జాగ్రత్తలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతులు మాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి,మద్ది సంజీవరెడ్డి,దేవిరెడ్డి మల్లారెడ్డి, బయ్య ముత్యాలు,సాభాధి మల్లారెడ్డి,బద్దం లింగారెడ్డి, బయ్య అశోక్,జక్కుల ్ర వెంకన్న,సై రెడ్డి వీరారెడ్డి,ఆకుల సతీష్,యా స సూరారెడ్డి,అనిల్ రెడ్డి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మానవ అభివృద్ధిలో సైన్స్ పాత్రదే అగ్రస్థానం

### - సైన్స్ అనేది వాస్తవికతను తెలియజేస్తుంది

### - జన విజ్ఞానవేదిక రాష్ట్ర బాధ్యులు పివి.దుర్గాప్రసాద్

*హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త*



మానవ అభివృద్ధి పరిణామక్రమంలో సైన్స్‌దే అగ్రస్థానమని జన విజ్ఞానవేదిక రాష్ట్ర బాధ్యులు పివి.దుర్గాప్రసాద్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఎండిఆర్, శ్రీచైతన్య పాఠశాలల్లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జరిగిన జీవ పరిణామక్రమం సిద్దాంత ఆవశ్యకత అనే అంశంపై జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యం లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మానవ అభివృద్ధి మనుగడలో సైన్ ్స పాత్ర ఎంతో ఉందని అనేక ఆవిష ్కరణలకు సైన్స్ వేదికగామారిందని అన్నారు. మానవ పుట్టుక, అభివృద్ధి, శాస్త్ర సాంకేతిక రంగాల పురోగతికి సైన్స్ ఎంతో దోహదపడిందని అన్నారు. విద్యార్థులు మూఢనమ్మకాలను పారదోలి శాస్త్రీయత, వాస్తవికతను అలవర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జన విజ్ఞానవేదిక ప్రధాన కార్యదర్శి కలకుంట్ల సైదులు,ప్రధానోపాధ్యాయులుబోలు భూల్‌రె డ్డి,పి.వెంకట రమణారావు, విదా ్యర్థులు పాల్గొన్నారు.

## బహిరంగ సభను విజయవంతం చేయాలి

*నూతనకల్.. ఫిబ్రవరి 19 ప్రభాతవార్త.*

. నేడు హైదరాబాదులో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని ఐ ఎఫ్ టీ యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య దేశోజు మధులు అన్నారు బుధవారం మండల కేంద్రంలోని గుణగంటి సత్యనారాయణ విజ్ఞాన కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేస్తానని చెప్పి సంవత్సరం పూర్తయిన అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని అన్నారు రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నేడు హైదరాబాద్ నిర్వహించే బహిరంగ సభ ప్రదర్శనకు ప్రజలు ప్రజాస్వామిక వాదులు విద్యార్థులు యువకులు, కార్మికులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ముప్పాని సుదర్శన్ రెడ్డి భూపాల్ రెడ్డి దగ్గుల మల్లయ్య గడ్డం శీను ఉప్పులమ్మని మహేష్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఊస జయంతి వేడుకలు.

*తిరుమలగిరి ఫిబ్రవరి 19 ప్రభాతవార్త.*



ఉద్యమాల ఉపాధ్యాయుడు కుల,వర్గ వ్యవస్థల, సిద్ధాంతాల రూపకర్త, దళిత బహుజనల మేధావి అయిన ఊస(సాంబశివరావు) 73వ జయంతి పురస్కరించుకొని తెలంగాణ చౌరస్తా అంబేద్కర్ ప్రాంగణంలో సామాజిక ఐక్యవేదిక సామాజిక తెలంగాణ మహాసభ అధ్యక్షులు కొత్తగట్టు మల్లన్న ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు కొత్తగట్టు మల్లయ్య మాట్లాడుతూ ఊస అడుగుజాడలో నడవాలని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కదిలి రావాలన్నారు ఈ కార్యక్రమంలో సామాజిక ఉద్యమకారులు ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా కన్వీనర్ కందుకూరి సోమన్న మాదిగ బిసి రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు. రాంప్రభూ సిపిఎం నాయకులు కడెం లింగయ్య కందుకూరి ప్రవీణ్ కందుకూరు శ్రీనివాస్ పోరెల్ల లక్ష్మయ్య బ్రహ్మం సామాజిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అల్లుబెల్లి నర్సిరెడ్డి గెలుపు టీచర్స్ సమస్యల పరిష్కారానికి మలుపు

*హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త*




ఫిబ్రవరి 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో అల్లుబెల్లి నర్సిరెడ్డి గెలుపు టీచర్ల, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి మలుపని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావా రవి అన్నారు. హుజూర్‌నగర్ యుటిఎఫ్‌భవన్‌లో జరిగిన టీచర్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మె ల్సీగా పోరాడే తత్వం, ప్రశి ్నంచే గొంతుక అల్లుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించాలని కోరారు. నర్సిరెడ్డి గత ఆరేళ్లుగా నిజమైన ప్రజా ప్రతినిధిగా, ఉపాధ్యాయవర్గ ప్రయో జనాల కోసం పోరాడారని అన్నారు. తనకు మంజూరైన నిధులను వంద శాతం కళాశాలల, పాఠశాలల అభివృద్ధికి కేటాయించిన ప్రజాస్వామికవాది నర్సిరెడ్డిసార్ అన్నారు. మోడల్ స్కూల్, గురుకులాల, కెజిబివిల ఉపాధా ్యయులకు ప్రతినెల వేతానాలు సరిగా అందక ఇబ ్బందులు పడుతున్నారని అన్నారు. సెలవుల జీతాలు, మెడికల్ రీయంబర్స్‌మెంట్, ఈపిఎఫ్, జిఎంఐ, జిఎల్ఐ వంటి బకాయలు రాక ఉపాధా ్యయ వర్గం ఎన్నో ఇబ్బందులు పడుతుందని ఆ సమస్యల పరిష్కారానికి ప్రతినిధిగా ప్రభుత్వంపై పోరాడటానికి నర్సిరెడ్డిని గెలిపించుకోవాలని అందుకే ఓటు ఉన్న ప్రతి ఉపాధ్యాయుడు, అధ్యాపకుడు మొదటి ప్రాధాన్యత ఓటును అల్లు బెల్లి నర్సిరెడ్డికి వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్‌కుమార్,రాష్ట్ర కమిటి సభ్యురాలు జెట్టి కమల,జిల కార్యదర్శి ఆర్.దామోదర్,నాయకులు చెన్నా సైదులు,బాల సైదిరెడ్డి,శ్రీమన్నారాయణ,చిరంజీవి,గోవింద శ్రీను,వడ్లాణపు రామకృష ్ణ,చిక్కుళ్ల గోవిందు, ప్రభాకర్‌రెడ్డి,రేపాకుల రామకృ ష్ణ,లక్ష్మికాంత్,శ్రీనివాసరెడ్డి,స్రవంతి,జ్యోతి,కిరణ్‌బాబు,చంద్రశేఖర్,సైదులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఎన్నిక చెల్లదు

**- జిల్లా కబడ్డీ అసోసియేట్ అడహక్ కమిటి చైర్మన్ భూలోకరావు**

*హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త)*

హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో ఈనెల 16న సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించినట్లు వచ్చిన పత్రిక ప్రకటనలకు స్పందిస్తూ జిల్లా కబడ్డీ అసోసియేట్ అడహక్ కమిటి చైర్మన్ భూలోకరావు మాట్లాడుతూ ఈ కమిటి ఎన్నిక చెల్లదని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ కోసం ఏర్పడినకబడ్డీ అసోసియేషన్ అడహక్ కమిటి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16న కోదాడలో ఎలాంటి జనరల్ బాడీ సమావేశం నిర్వహించలేదని, కబడ్డీ అసోసియేషన్ సమావేశాలకు, ఎన్నికలకు సంబంధిత అధికారులు, ప్రభుత్వ అడహక్ కమిటీని అనుమతించలేదని ఎన్నిక చేసిన జిల్లా కమిటి సభ్యుల ఎన్నిక పూర్తిగా పారదర్శకంగా లేదనిఅందుకే కమిటి ఎన్నికను గుర్తించకుండా రద్దు చేస్తున్నట్లు తెలిపారు. కాగా జిల్లా కబడ్డీ అసోసియేషన్ నూతన కమిటి ఏకపక్షంగా ఎన్నిక చేసినదాని న రద్దు చేయడంను స్వాగతిస్తున్నట్లు తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల అధ్యక్ష, కార్యదర్శులు జాజుల యాదగిరి,వీరన్న,బాలెంల రమేష్,బాగ్దాద్,లింగారెడ్డి,శివనాగిరెడ్డి,బెల్లంకొండ రామచంద్రగౌడ్,వెంకట్‌గౌడ్,లాల్ మదార్,రౌతు గోపి,మురళి,అలీ, మహ్మద్, బెల్లంకొండ చిరంజీవితోపాటు పలువురు కబడ్డీ క్రీడా కారులు హర్షం వ్యక్తం చేశారు. కబడ్డీ అసోసియేషన్ ఎన్నిక సంబంధిత క్రీడాకారుల సమక్షంలో ప్రజాస్వామికంగా ఎంపిక చేయాలని పలువురు కోరారు.




## సామర్థ్యాలు, అభ్యసన ఫలితాలు అందించాలి

*ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)*



జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ అధికారి అధ్యక్షతన సూర్యాపేట జిల్లాలోని సమస్త మండల విద్యాధికారులతో, మండల నోడల్ అధికారులతో, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులతో, ప్రభుత్వ స్థానిక సంస్థల ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ఆదర్శ పాఠశాలల ప్రిన్సిపాల్ లు కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లు సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లతో కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పకడ్బందీగా అమలు పర్చాలని, ఎఫ్ ఎల్ ఎన్ మరియు ఎల్ఐపి తూచా తప్పకుండా అమలు పరచడం ద్వారా ప్రతి విద్యార్థికి కనీస సామర్థ్యాలు మరియు అభ్యసన ఫలితాలు అందించాలని అన్నారు. తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ యాప్ లేదా ఐ ఎస్ ఎం ఎస్ పోర్టల్ నందు విద్యార్థుల ప్రగతిని నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. సీసీఈ మార్కులు బేస్ లైన్ మిడ్లైన్ ప్రగతి నమోదు ప్రక్రియ ఎమ్మార్సీ నందు గల ఎంఐఎస్ కోఆర్డినేటర్ల సమక్షంలో ఎంఈవోలు ఐ ఎస్ ఎం ఎస్ పోర్టల్ నందు లాగిన్ అవ్వాలి అలాగే మౌలిక సామర్థ్యాలు అయిన చదవడం, ధారాళంగా చదవడం, రీడింగ్ కాంప్రహెన్షన్, రాయడం ఎంత శాతం విద్యార్థులకు సామర్థ్యాలు లేవో గుర్తించి వారికి అవి అందించడం కోసం చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి పాఠశాలలో కనీసం ఒక పీరియడు వెనుకబడిన విద్యార్థుల కొరకు కేటాయించి బిగ్గరగా చదివించుట, గుణకారంలో ఎక్కాలు నేర్పించడం, రాయించడం సాధన చేయించాలి, కనీసం మూడు లేదా నాలుగు ప్రశ్నలు ఇంటి పనిగా ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు.పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక ప్రణాళిక అమలుపరచడం ద్వారా ప్రతి విద్యార్థి ఉత్తీర్ణుడు అవ్వడమే కాకుండా 70 కనీస మార్కులు సాధించాలని ప్రతి పాఠశాలలో 10 శాతం విద్యార్థులైన 10 జీపిఎ సాధించాలని, అలా అని విద్యార్థులపై ఒత్తిడి పెంచ కుండా సానుకూల వైఖరి పెంపొందించు కోసేల కౌన్సిలింగ్ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. పాఠశాలకు ఎక్కువగా గైర్హాజరయ్యే పదవ తరగతి విద్యార్థులను గుర్తించి వారికి కనీసం నెల రోజులపాటు అయిన హాస్టల్లో ఉండే విధంగా ఏర్పాట్లు చేయమన్నారు. ప్రతి మండలం నుండి అన్ని వసతులతో పాటు ఎక్కువ విద్యార్థులు ఉన్న ఒక పాఠశాలను గుర్తించి విద్యాపరంగా మౌలిక వసతుల పరంగా పనితీరులో మెరుగుపరచుటకు గాను చర్యలు చేపట్టనున్నారు. పీఎంశ్రీ పథకం కింద ఎంపికైన పాఠశాలలకు విడుదలైన వివిధ రకాల గ్రాంట్ లను నియమ నిబంధనలకు అనుగుణంగా సద్వినియోగపరుచు కోవాలని కలెక్టర్ సూచించారు. పర్ఫామెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ లో వాస్తవ పరిస్థితిని నమోదు చేయడం ద్వారా జిల్లా పరిస్థితి మెరుగవుతుందని యుడైస్ ప్లేస్ లో నమోదు చేసే డేటా పై దృష్టి సారించాలని కలెక్టర్ కోరారు. ఇంటర్ ఆక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్ ను తరగతి గది బోధనలో సమర్థవంతంగా వినియోగించాలని కలెక్టర్ సూచించారు. మధ్యాహ్న భోజన బియ్యం పాఠశాలలకు సరఫరా విషయంలో నాణ్యమైనవి మరియు పరిమాణము కరెక్ట్ గా పంపించడం జరిగిందని కానీ విద్యార్థులకు వడ్డించడంలో రుచి నాణ్యత పై ప్రత్యేక దృష్టి సారించవలసిందిగా కలెక్టర్ కోరారు. పాఠశాలలో అవలంబిస్తున్న మంచి కార్యక్రమాలను ఒక మ్యాగ్జిన్ రూపంలో వెలువరించాలని క్వాలిటీ కోఆర్డినేటర్ జనార్ధన్ ను కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలల్లో సురక్షిత మంచినీటి సరఫరా వాష్రూమ్స్ టాయిలెట్లు ఏమైనా మౌలిక వసతుల కొరత ఉన్నదా అని చర్చించి తక్షణమే సంబంధిత ఇంజనీర్లతో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిఈఓ, మండల నోడల్ అధికారులతో, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులతో, ప్రభుత్వ స్థానిక సంస్థల ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ఆదర్శ పాఠశాలల ప్రిన్సిపాల్ లు కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లు, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## రానున్న రోజులు యువజన కాంగ్రెస్‌దే

## చల్లా వంశీచందర్‌రెడ్డి

*చౌటుప్పల్, ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త)*



మహేశ్వరంలో నిర్వహించిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర స్థాయి శిక్షణా తరగతులకు ముఖ్య అతిథిగా హాజరైన సిడబ్ల్యూసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచందర్‌రెడ్డిని యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక రమేష్‌గౌడ్ బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను గతంలో ఎన్ఎస్‌యుఐ, యువజన కాంగ్రెస్‌లో క్రమశిక్షణ గల కార్యకర్తగా పనిచేసినందుకు గాను తన సేవలను గుర్తించి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించడన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి యువజన కాంగ్రెస్ కార్యకర్తపై ఉందన్నారు. రానున్న రోజులు యువజన కాంగ్రెస్‌లో క్రమశిక్షణ గల కార్యకర్తలుగా పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపినట్లు మౌనిక రమేష్‌గౌడ్ తెలిపారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

*చౌటుప్పల్, ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త)*



నేటి యువత ఛత్రపతి శివాజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశం కోసం సంఘటితం కావాలని ఆర్ఎస్ఎస్ ఉమ్మడి జిల్లా ప్రచార విభాగ్ కాసం సత్యనారాయణ అన్నారు. శివాజీ సేనా ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల నుంచి చిన్నకొండూరు రోడ్డు మీదుగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలోజు శ్రీధర్‌బాబు, ఆలె నాగరాజు, మొగుదాల రమేష్‌గౌడ్, గుజ్జుల సురేందర్‌రెడ్డి, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, టి.నర్సింహగౌడ్, కడారి కల్పన, శ్రీనివాస్‌రెడ్డి, పెద్ద సంఖ్యలో యువజనులు పాల్గొన్నారు.

## భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూడాలి

**జిల్లా పాలనాధికారి ఇలా త్రిపాఠి.**

*మిర్యాలగూడ. (ప్రభాతవార్త):*

ఈ నెల 26న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగ కుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. బుధవారం మిర్యాలగూడ డివిజన్ లో ని వాడపల్లి మీనాక్షి అగస్త్యేశ్వర స్వామి సందర్శించి అక్కడ ఏర్పాటును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రసిద్ధ శైవ క్షేత్రాలలో ఒకటైన మీనాక్షి మహేశ్వర స్వామి ఆలయానికి శివరాత్రి పర్వదిన సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో వస్తారని, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడటంతో పాటు కృష్ణా నదిలో లోతట్టు ప్రాంతంలో నీరు ఉన్నందున భక్తులు శ్రావణమాచరించినందుకు ఇబ్బందిగా కలగకుండా షవర్ బాత్ ఏర్పాటు చేయాలని గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులను ఆదేశించారు. అదేవిధంగా రాష్ట్రానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీటి సరఫరాతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారి కొండ వెంకయ్యను ఆదేశించారు. భక్తులకు అవసరమైన టాబ్లెట్ తో పాటు వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని, పోలీస్ బందోబస్తు పార్కింగ్ తదితర సౌకర్యాలను కల్పించాలన్నారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం సందర్శించి విద్యార్థినిలతో ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె విద్యలయంలోని పరిసరాలను, వంటగదిని,తరగతి గదులను, వాష్ రూమ్,మరుగుదొడ్లను పరిశీలించారు. నూతనంగా నిర్మిస్తున్న అదనపు తరగతి గదులను తనిఖీ చేసి నెలలోపు నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా దామచర్ల మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ పూజిత ఎరువుల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి యూరియా సరఫరా ఆన్లైన్ వివరాల నమోదు చేయరా వివరాలను స్థానిక వ్యవసాయ అధికారిని అడిగి తెలుసుకున్నారు. యూరియా కు ఎలాంటి కొర త లేకుండా చూడాలని, సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు ఎరువులు దుకాణాలను తనిఖీ చేసి కృత్రిమ కొరత సృష్టించకుండా చూడాలన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం సందర్శించి ధరణి రికార్డు పరిశీలించారు. రైతు భరోసా నమోదు చేస్తున్న వివరాలను ఆమె పరిశీలించారు. రైతు భరోసా ముల్లో ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవసాయ యోగ్యం కానీ సబ్ డిజిటల్ సర్వే నెంబర్ల వివరాలను అంతర్జాలంలో పొందుపరచాలన్నారు. రైతు భరోసా, ఎరువులు, యూరియా సరఫరాకు సంబంధించి వ్యవసాయ కార్యాలయంలో ఫిర్యాదుల విభాగాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. నారాయణ అమిత్ మాలెపాటి, తాసిల్దార్ జవహర్ లా ల్ నాయక్, దేవాలయ కార్యనిర్వాహక అధికారి జ్యోతి, అనువంశిక ధర్మకర్త సిద్ధయ్య, ఎంపీడీవో వైద్యాధికారి తదితరులున్నారు



## సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి

*చౌటుప్పల్, ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త)*

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంలో యువజన కాంగ్రెస్ కార్యకర్తలు కీలకంగా పనిచేయాలని ఏఐసిసి ప్రతినిధి, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ అన్నారు. మహేశ్వరంలో నిర్వహించిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర స్థాయి శిక్షణా తరగతుల్లో పాల్గొన్న ప్రతినిధులకు ముగింపు సందర్భంగా సర్టిఫికేట్ల ప్రధానం చేయగా శిక్షణా తరగతులకు హాజరైన యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక రమేష్‌గౌడ్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జీ సురభి ద్వివేది, ఖలీద్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్‌రెడ్డిల సమక్షంలో మధుయాష్కీ చేతుల మీదుగా బుధవారం అందుకున్నారు.



# రైతు సంక్షేమ పథకాలను అమలు చేయాలంటూ సిపిఐ ధర్నా

*గరిడేపల్లి,ఫిబ్రవరి19, ప్రభాతవార్త*

:ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన అనంతరం అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు విమర్శించారు. బుధవారం మండల పరిధిలోని గానుగబండ గ్రామంలోని రైతు వేదిక వద్ద సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి వ్యవసాయ కార్యాలయంలో ఏఈవో త్రివేణి కి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా అందరికి ఇవ్వకుండా కొర్రీలు పెడుతూ రైతులను ఇబ్బంది పెడుతున్నారన్నారు. అన్నం పెట్టే రైతుల విషయంలో ప్రభుత్వం ఈ విధమైన వైఖరి అలంభించడం సరికాదన్నారు. రైతుభరోసాను నిలిపివేయడం ప్రభుత్వానికి తగదని ఆయన అన్నారు. రైతు రుణమాఫీ ఆగస్టు 15 నాటికి పూర్తిగా మాఫీ చేస్తామని చెప్పి నేటికి రైతుల రుణాలన్ని మాఫీ కాలేదన్నారు. రుణమాఫీ పూర్తి కాకుండానే పూర్తయిందని కొంతమంది



మంత్రులు చెప్పడం ప్రభుత్వానికి సిగ్గుచేటన్నారు. రైతుల ఆగ్రహానికి ప్రభుత్వం గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కడియాల అప్పయ్య, కుందూరు వెంకటరెడ్డి, పంగ సైదులు, మెండె లింగరాజు, షేక్ ఖాసీం, ం ాామాచారి, రామచంద్రయ్య, షేక్ పెద్దఖాసీం, పసుపులేటి సైదులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం

*గరిడేపల్లి,ఫిబ్రవరి19,*

,వృద్దులకు, వితంతువులకు, వికలాంగులకు ఫించన్లు వెంటనే మంజూరు చెయ్యాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి యస్ కె యాకుబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం గరిడేపల్లి మండల పరిధిలోని అబ్బిరెడ్డిగూడెం గ్రామంలో పందిరి వీరారెడ్డి అధ్యక్షతన సిపిఎం పార్టీ జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి యాకుబ్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చి నేటికీ అమలు చేయకపోవడం బాధాకరమని అన్నారు. ముఖ్యంగా బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం ఉన్నప్పుడు కొత్త పెన్షన్ల ఊసే లేదని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటిన కొత్త పెన్షన్ల విషయంలో ఎలాంటి సమాధానం చెప్పకపోవడం బాధాకరం అని చాలా మంది వికలాంగులు వృద్ధులు వితంతువులు కొత్త పెన్షన్ కోసం సంవత్సరాల తరబడి ఎదురుచూస్తున్నారని ఆవేదన వ్యక్తం



చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం కొత్త పెన్షన్ విషయంలో స్పష్టత ఇవ్వాలని ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అనంతరం స్పష్టమైన ప్రకటన చేయాలని రుణమాఫీ కూడా వెంటనే అమలు చేసి భూమిలేని పేదలందరికీ సంవత్సరానికి 12,000 రూపాయలు అమలు చేయాలని 2024లో నవంబర్ డిసెంబర్ నెలలో పనిచేసిన వారికి అనే నిబంధన ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. జాబ్ కార్డు లేని కార్మికులందరికీ జాబ్ కార్డులు ఇవ్వాలని రేషన్ కార్డుల విషయంలో ఒక స్పష్టత తీసుకురావాలని యాకుబ్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మార్కపొడి వీరస్వామి, జీలకర్ర పెంటయ్య, పందిరి వీరారెడ్డి, నాగవల్లి రాంబాబు, అప్పారావు, కుమ్మజుడ లింగయ్య, పోలేపల్లి లచ్చయ్య, నాగవల్లి గోపి, భారతి, మంగమ్మ, హుస్సేన్ అమ్మ,ం పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ సారధ్యంలో 20వ తేదీన మేళ్లచెరువు జాతర సమీక్ష సమావేశం

*మేళ్లచెరువు ఫిబ్రవరి 19 ప్రభాతవార్త*

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస ్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయ ప్రాంగణంలో 20వ తేది గురువారం ఉదయం హుజూర్‌నగర్ ఆర్డీవో అధ్యక్షతన జిల్లా కలెక్టర్ సారధ్యంలో మహా శివరాత్రి శివపార్వతుల కళ్యాణ బ్రహ్మోత్సవముల తిరునాళ్ల జాతర ఏర్పాట్లపై వివిధ శాఖలకు కేటాయించిన పన్నుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహిస్తామని బుధవారం తహసిల్దార్ పోలేని జ్యోతి తెలిపారు. అన్ని శాఖల అధికారులు, జాతర కమిటీల సభ్యులు, ధర్మకర్తలు, గ్రామపెద్దలు, సేవా సంఘాల సభ్యులు సమావేశంలో పాల్గొనాలని భక్తులకు సౌకర్యాలఏర్పాట్ల గురించి శ్రద్ధ తీసుకోవాలని తహసిల్దార్ కోరారు.

## మేళ్లచెరువు జాతర అన్న ప్రసాదం ఏర్పాటుకు షీల్డ్ టెండర్లు

*మేళ్లచెరువు ఫిబ్రవరి 19 ప్రభాతవార్త*

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస ్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయ ప్రాంగణంలో బుధవారం జరిగిన సమావేశంలో కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొ ండారెడ్డి మాట్లాడుతూ మహా శివరాత్రి కళ్యాణ బ్రహ్మోత్సవముల తిరునాళ్ల జాతరలో 5రోజులు అన్న ప్రసాద వితరణ నిర్వహించుటకు ఆసక్తిగల వారు ఈ నెల 20వ తేది, 21వ తేదీలలో షీల్డ్ టెండర్లు తమ కార్యాలయంలో ఇవ్వాలని కోరారు. ఇట్టి టెండర్లను 22వ తేది జిల్లా కలెక్టర్ కార్యాలయంలో టెండర్లను ఓపెన్ చేసి అన్న ప్రసాద వితరణ బాధ్యతలను అప్పగించడం జరుగుతుందని అన్నారు. ఆసక్తి గల వారు టెండర్లు వేయాలని కోరారు. ఈ సమావేశంలో ధర్మకర్తలు, జా తర కమిటిల సభ్యులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## జై శ్రీరాం ఫౌండేషన్ సాయం

*రాజాపేట, ఫిబ్రవరి 19*

ఉప్పరి నర్సయ్య (గుడ్డి)(బంటుగూడెం)లో మృతి చెందగా బుధవారం ఆ కుటుంబనికి జై శ్రీరాం ఫౌండేషన్ వారు 5000 ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమం లో గాండ్ల నర్సింగ రావు, చెలమపల్లి లక్ష్మన్, చిగుళ్ల బిరయ్య, బెడిదే కృష్ణ, చింతం వేణు, దిడ్డి నరయ్య, బురుగు శేఖర్, సంగం మధు, కొయ మధు, గడ్డం కృష్ణ, కర్రె కనుకెయ్య కాలనీ వాసులు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీగణపతిస్వామివారి సన్నిధిన అభిషేకములు, అర్చనలు

*మేళ్లచెరువు ఫిబ్రవరి 19 ప్రభాతవార్త*



స్థానిక అరకల గణపతి ఆలయంలో, శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో, సువర్ణ కాలనీలో వేంచేసియున్న శ్రీవిఘ్నేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీవిజయగణపతి దేవాలయంలో బుధవారం సందర్భంగా హోమములు, అభిషేకములు, అర్చనలు, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు ఘనంగాజరిగాయి. ఈ కార్యక్రమాల్లోకొంకపాకరాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, స్వర్ణ యాజివెంకటనారాయణ, వామదేవ శివాచార్యతోపాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

*తుర్కపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాత వార్త*

తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు బల్ల ఉపేందర్ రావు మాట్లాడుతూ శివాజీ ధైర్య సాహసాలు నేటి యువతకు ఆదర్శం అని అన్నారు. శివాజీ మహారాజ్ ఈ దేశం పట్ల చూపిన నిబద్ధత ప్రతి ఒక్క విద్యార్థి ఉనికి ఉచ్చుకోవాలని స్వార్థాన్ని స్వార్థాన్ని వీడి దేశం కోసం పనిచేసే నైజాంని అలవర్చుకోవాలని అన్నారు. దేశం మనకేమిచ్చిందని కాదని దేశం కోసం మనం కూడా కొంత ఇవ్వడానికి సన్నద్ధం కావాలని, యువత, విద్యార్థులు ఇలాంటి దేశభక్తుల జీవిత చరిత్రను చదవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దేశ శ్రీనివాసచారి ,పలుగుల సతీష్ కుమార్, దూదిపాల జ్యోతి, ముసుకుల సుజాత, చింతలపూడి విశ్వేశ్వరరావు, శ్రీ రామ్భట్ల మాధురి, భాషట్టి విష్ణు, బీరవెల్లి హరిత, బండి మధుకర్, రాజమైన అంబాజీ, ఆదరాసు పల్లి వెంకటలక్ష్మి, మల్లం చంద్రమోళి, విద్యార్థులు పాల్గొన్నారు

## కోడి పందెం రాయుళ్ల అరెస్ట్

*మోదునేరేడుచర్ల ఫిబ్రవరి 19 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలం కందుల వారి గూడెం గ్రామ శివారులో కోడిపందాలు ఆడుతున్న 8 మందిపై కేసు నమోదు చేసినట్లు నేరేడుచర్ల ఎస్ ఐ రవీందర్ బుధవారం సాయంత్రం తెలిపారు. బహిరంగంగా కోడిపందాలు ఆడుతున్నట్లుసమాచారం అందడంతో దాడి చేయగా ఆరుగురు జూదరులు పట్టుబడగా మరో ఇరువురు పరారైనట్లు తెలిపారు. మొత్తం ఎనిమిది మంది పై కేసు నమోదు చేసి వారి నుండి 4 వేల నగదు , 6 మోటార్ సైకిళ్లు, 2 కోడిపుంజులు స్వాధీన పరుచుకున్నట్లు తెలిపారు.

## పదవ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలి

*గరిడేపల్లి,ఫిబ్రవరి19, ప్రభాతవార్త*



:త్వరలో జరగనున్న పదవ తరగతి పరీక్ష పరీక్షల్లో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని లైన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి కోరారు. బుధవారం మండల పరిధిలోని పొనుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లైన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల వారి ఆధ్వర్యంలో రిటైర్డ్ హెడ్మాస్టర్, సీనియర్ లైన్స్ క్లబ్ అధ్యక్షుడు చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి ఆర్థిక సహాయంతో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పూర్ణచంద్రారెడ్డి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో జిపిఎ 10/10 సాధించిన విద్యార్థులకు రూ.1116 నగదు బహుమతిని అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం నరసకుమారి, లైన్స్ క్లబ్ కోశాధికారి షేక్ యూసుఫ్, నైస్ కప్ సభ్యులు చిత్రం విశ్వనాథం, సరికొప్పుల నాగేశ్వరరావు, బండి బుద్ధారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ సబ్ జూనియర్ పోటీలకు జిల్లా జట్లు ఎంపిక

*గరిడేపల్లి, ఫిబ్రవరి 19,5 ప్రభాతవార్త :*

మండలం లోని రాయని గూడెంలో జరిగిన సబ్ జూనియర్ కబడ్డీ పోటీలలో రాష్ట్రస్థాయి పోటీలకు సూర్యాపేట జిల్లా బాలబాలికల జట్లు ఎంపికైనట్లు జిల్లా కమిటీ చైర్మన్ బి భూలోకరావు, కన్వీనర్ కర్తయ్యలు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 20 నుండి 23 వరకు వికారాబాద్ జిల్లా కేంద్రంలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన జిల్లా బాలికల జట్టులో నామవరం గ్రామానికి చెందివిన దీక్షిత, బి వైష్ణవి, ళి తేజశ్రీ, వి వర్షిత తీ అక్షరం, మఠంపల్లి, ని మేఘన, దామర, ళీ పవిత్ర ,కోదాడ, ళీసాహిత, మునగాల, జుసంజన, మర్రిగూడెం రీ నందిని, రాయని గూడెం గీ నేహ ,దామర శిమనిషా, రాయని గూడెం గ్రామానికి చెందినవారు ఎంపికయ్యారు. వీరితోపాటు బాలుర జట్టు కూడా ఎంపికైంది. సూర్యాపేట జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి ఎంపికైన బాలురు రీ మనోజ్ యాదవ్, యాతవాకిళ్ళ ,శి నరేంద్ర, బూరుగడ్డ, బి సాయిరాం, అమరవరం, ళి చందు, నెమలిపురి, తీ వరుణ్ , నేరేడుచర్ల, దీ విష్ణు, వెరికిపల్లి, లీ పవన్ , వెరికి పల్లిశి శివ, అమరవరం, ళీరీ నయీమ్ రఘునాథపాలెం, తీ దుర్గాప్రసాద్ , జాన్ పహాడ్, వి సాయి, వేరకపల్లి గి సిద్దు తిరుమలగిరి, పవన్ తుంగతుర్తి( స్టాండ్ బై ) బాలికల టీమ్ కోచ్ గా మేళ్లచెరువుకు చెందిన శ్రీజ, హుజూర్నగర్ కి చెందిన రాధ మేనజర్ గా వ్యవహరిస్తారని, బాలుర టీం కి కోచ్గా ఆత్మకూరుకు చెందిన మాధవరెడ్డి, బరాకత గూడెం గ్రామానికి చెందిన శ్రీకాంత్ మేనేజర్ గా వ్యవహరిస్తారని వారు తెలిపారు.

## నర్సరీల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి

*మేళ్లచెరువు ఫిబ్రవరి 19 ప్రభాతవార్త*

మండలకేంద్రమైన మేళ్లచెరువులో, వేపలమాదారంలో నర్సరీలను బుధవారం ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడు తూ నర్సరీల పెంపకం పట్ల గ్రామ పంచాయితీలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ఎంపివో మహ్మద్ అబ్దుల్ ఫరీద్, ఏపివో కన్నెకంటి శైలజ, అంబటి రాంబాబు, పందిళ్లపల్లి గురవారెడ్డితోపాటు వన సేవకులు, గ్రామపంచాయితీ సిబ్బ ంది పాల్గొన్నారు.



# నీటి ఎద్దడి తలెత్తకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలి



**భువనగిరి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :**

రానున్న వేసవి సీజన్ ను దృష్టిలో పెట్టుకుని తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తుగానే ప్రణాళికాబద్ధమైన చర్యలు చేపట్టాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు సూచించారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా లో మంచి నీటి సరఫరా పై మిషన్ భగీరథ ఎస్ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.మంచి నీటి సరఫరా పరిస్థితిపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లడుతూ జిల్లా వ్యాప్తంగా ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ తాగునీటి సరఫరాకు అంతరాయం తలెత్తకుండా అంకితభావంతో పని చేయాలని, నీటి సరఫరా వ్యవస్థను నిరంతరం పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గత ఏడాది జిల్లాలో ఎక్కడ కూడా నీటి సమస్య తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించారని. ఈ ఏడాది కూడా వేసవి సీజన్ ముగిసేంత వరకు అదే స్ఫూర్తితో పని చేయాలని దిశానిర్దేశం చేశారు. త్రాగు నీటి సరఫరా నిమిత్తం మిషన్ భగీధర ద్వారా అందుబాటులో ఉన్న నీటిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలన్నారు. ఏదైనా నివాస ప్రాంతంలో నీటి ఎద్దడి ఏర్పడే అవకాశాలు ఉన్నట్లు గమనించిన వెంటనే, ముందస్తుగానే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలన్నారు. అన్ని గ్రామాలలో ఉన్న చేతి పంపులు, సింగల్ ఫేస్ మోటర్లు, త్రీఫేస్ మోటర్లు, ఓపెన్ వెల్స్ అన్నీ కూడా పనిచేయునట్లు చూసుకోవలసిన బాధ్యత పంచాయతీ సెక్రటరీలకు, ఎంపీఓలకు ఉందన్నారు. గ్రామాలలో దాహార్తి సమస్య ఏర్పడకుండా సత్వరమే పనులు జరిపించాలన్నారు. తాగునీటి సరఫరాను మెరుగుపర్చేందుకు చేపడుతున్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించాలన్నారు. ఎక్కడైనా నీటి సమస్య ఏర్పడితే గ్రామ పంచాయతీలకు చెందిన ట్యాంకర్ల ద్వారా నీటిని అందించేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు.అవసరం అయితే పక్క గ్రామపంచాయతీ కి చెందిన ట్యాంకర్ ను కూడా వినియోగించుకోవాలని సూచించారు. నీటి సరఫరాను నిరంతరం పర్యవేక్షించేలా గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలన్నారు . మండల ప్రత్యేక అధికారులు వారం వారం క్రమం తప్పకుండా మండలాల్లో పర్యటిస్తూ పర్యవేక్షణ జరిపేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ నేపథ్యంలో అన్ని మండలాల్లో ఎంపిడిఓలు, ఎంపిఓలతో కూడిన క్లస్టర్ బృందాలు నిరంతరం నీటి సరఫరాను పర్యవేక్షణ చేయాలన్నారు.నీటి ఎద్దడి నెలకొనేందుకు అవకాశం ఉన్న ప్రాంతాలలో ప్రత్యామ్నాయ వనరుల ద్వారా నీటిని సరఫరా చేసేలా ప్రణాళికలు రూపొందిచ లన్నారు.వేసవి సీజన్లో ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే, తక్షణమే స్పందించి చర్యలు చేపట్టేవిధంగా అధికారులను, క్షేత్ర స్థాయిలో సిబ్బందిని అప్రమత్తంగా ఉండాలన్నారు అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ మాట్లాడుతూ మండలాల వారిగా ఎం.పి.డి. ఓ, ఎం. పి. ఓ, మున్సిపల్ కమిషనర్లు ,ఏఈ లను గ్రామాలలో ఏమైనా సమస్యలు ఉన్నాయా నని సమీక్షించారు. ,ప్రజలకు అందుబాటులో ఉంటూ ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఎక్కడ కూడా నీటి సమస్య రాకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, ఫిబ్రవరి1 న యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకున్నామని ,దానికి అనుగుణంగా పనిచేయాలని, గత ఏడాది వేసవి కాలంలో ఏ సమస్య లేకుండా చర్యలు తీసుకున్నామో దానికంటే ఎక్కువ రీతిలో క్షేత్రస్థాయిలో పనిచేయాలన్నారు. అవసరమైన చోట కొన్ని బోర్లు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమం చీఫ్ ఇంజనీర్ లలిత, జడ్పీ సీఈఓ శోభారాణి,మిషన్ భగీరథ ఎస్ఈ కృష్ణయ్య, ఈ ఈలు కరుణాకరన్, లక్ష్మీనారాయణ,డీపీవో సునంద, డిఇలు, డి ఎల్ పి ఓ లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడిఓలు, యం పి ఓ లు, ఏఈలు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల వద్దకే వెళ్లి సమస్యలు పరిష్కరించాలి

**భువనగిరి రూరల్ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :**

పట్టణ కేంద్రంలోని హనుమాన్ వాడలో బుధవారం తెల్లవారుజామున జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజలతో మాట్లాడుతూ వార్డు సమస్యల పై అడిగి తెలుసుకున్నారు. కృష్ణ నీరు సరిపోను వస్తున్నాయ లేదా అని ఇంటింటికి తిరిగి ప్రతి ఒక్కరిని ఆరా తీశారు. ఆర్ . ఓ వాటర్ తాగడం వల్ల కాళ్ల నొప్పులు వంటి సమస్యలు వస్తాయని అందుకు వచ్చే నీరును వేడి చేసుకొని తాగితే ఎటువంటి ఆరోగ్య సమస్యలు రావని సూచించారు. ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని ప్రజలకు నీటి ఎద్దడి లేకుండా తగు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలో చేపడుతున్న వార్డు శుభ్రత , మురుగు నీరు ఎక్కడ కూడా నిల్వ ఉండకుండా సాఫీగా పారేలా చెత్తను తీసివేయాలని , ప్రతి రోజు శుభ్ర పరచి పరిసరాలు శుభ్రంగా ఉంచాలని, ఏ రోజు చెత్త ఆ రోజు తీసివేసి దోమల బెడద లేకుండా చూడాలన్నారు. తడి , పొడి చెత్త వేరు చేసేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వార్డులో పని చేస్తున్న సిబ్బంది యొక్క వివరాలు, బయోమెట్రిక్ , ఎంత మంది పని చేస్తున్నారని పరిశీలించారు.అనంతరం ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారికి కొత్త రేషన్ కార్డులు వచ్చాయా, రేషన్ బియ్యం ప్రతి నెల వస్తున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న గ్యాస్ సబ్సిడీ వస్తుందా లేదా అని ఆరా తీశారు. కొంతమంది రాలేదు అని చెప్పడంతో వెంటనే సంబంధిత సివిల్ సప్లయ్ అధికారికి కాల్ చేసి సబ్సిడీ వచ్చే విధంగా చూడాలని ఆదేశించారు. అదే విధంగా ప్రభుత్వం అందిస్తున్న 200 యూనిట్స్ ఉచిత కరెంటు ఇస్తున్నారా లేదా అని అడిగి రాని వారికి సంబందిత ఏ.ని.కి వాట్సాప్ ద్వారా అప్లికేషన్ పంపించి ఉచిత కరెంట్ వచ్చే విధముగా చూడాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ళకి దరఖాస్తు చేసుకున్న వారి ఇంటికి ఎంక్వయిరీకి వచ్చారా లేదా అని అడిగి రాని వారికి ఆర్. పి ద్వారా



కొత్త అప్లికేషన్ చేయించవలసిందిగా తెలియజేయడం జరిగింది. స్థానిక మహిళలు అభ్యర్థన(కోరిక) మేరకు కొత్తగా వాటర్ ట్యాంక్ నిర్మించాలని మున్సిపల్ కమీషనర్ ను ఆదేశించారు. అనంతరం స్థానిక దేవాలయం వెనుక కాలిగా ఉన్న ప్రదేశాన్ని శుభ్రం చేసి పూలు, పండ్ల మెక్కలు పెట్టి గార్డెన్ లాగా ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారికి ఆదేశించారు. కాలనీ లో స్పెషల్ డ్రైవ్ పెట్టి కాలనీలో మురికి కాల్వలు శుభ్రంగా ఉంచాలని శానిటరి ఇన్స్పెక్టర్ కు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) గంగాధర్ , మున్సిపల్ కమిషనర్ రామలింగం, డి. ఇ కొండల్ రావు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రానున్న వేసవిలో తాగునీటి సమస్య లేకుండా చూసుకోవాలి

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

మిర్యాలగూడ మున్సిపాలిటీతో పాటు డివిజన్‌లోని అన్ని గ్రామాలలో రానున్న వేసవిలో ఎలాంటి తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని అయాశాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిఅదేశించారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కాం ్యాల యంలో తాగునీటి సరఫరాపై పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా విభాగం, మిషన్ భగీరథ, మున్సిపల్ అదికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అమె



డివిజన్‌వారీగా తాగునీటి వనరులు, వివిధ పథకాల కింద తాగునీటి సరఫరా, మిషన్ భగీరథ ద్వారా అందిస్తున్నతాగునీరు, వాటి మరమ్మతులు తదితర అంశాలపై రూపొందించిన కార్యాచరణను అడిగి తెలుసుకున్నారు.అనంతరం అమె మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని అన్ని గ్రామాలతో పాటు మున్సిపల్ పట్టణ ప్రాంత వార్డుల్లో ఎలాంటితాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తాగునీటి సరఫరాలో ఎలాంటి సమస్యలు ఉత్పన్నమైన వాటిని వెంటనే పరిష్కరించాలని, క్షేత్రస్థాయిలో పరిష్కారం కాని సమస్యలను తమ దృష్టికి తీసుకరావాలన్నారు. తాగునీటి వనరులకు వినియోగిస్తున్న విద్యుత్ వివరాలను అమె అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణతో పాటు తాగునీటి సమస్యను ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని మున్సిపల్ అధికారులను, ఎంపిడిఓ శేషగిరిశర్మలను అదేశించారు. అదే విధంగా మున్సిపల్ పరిధిలోని డంపింగ్‌యార్డు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎడిఏ దేవ్‌సింగ్, తహశీల్దార్ హరిబాబు, ఈఈ వెంకన్న, ఎఇలు మౌనిక, ఉమా, మండల వ్యవసాయాధికారి దీరావత్ సైదానాయక్, విద్యుత్ ఏఈ అమర్‌సింగ్‌నాయక్, అర్‌ఐలుఠాగూర్ రామకృష్ణ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం

**మఠంపల్లి. నవంబర్ 11 ప్రభాతవార్త:**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## జేసీబీ తో  చెరువు కట్టను పరిశుభ్రత చేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి కాంతరెడ్డి

*వేములపల్లి , ఫిబ్రవరి 19 ప్రభాత వార్త:*



ఈరోజు వేములపల్లి లోని  మన చిన్నచెరువు కట్టమీద వున్న కంప చెట్లు విపరీతంగాపెరగగా కంప చెట్లవలన చెరువు లోపలకి వెళ్లకుండా చెట్లను తొలగిస్తూ మాత్స సహకార సంఘము వారికీ సహాయపడుతూ మరియు చెరువు కట్టమీద వేములపల్లి టు రావువారిగూడెం వెళ్లే గ్రామస్థులకు కంప చెట్ల వలన ప్రజలకు ఇబ్బంది కలుగకుండా గ్రామ అభివృద్ధి కోసం జేసీబీ తో  చెరువు కట్టను పరిశుభ్రత చేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి కాంతరెడ్డి గారు తన స్వంత ఖర్చులతో జేసీబీ తోటి చెట్లను తొలగించి గ్రామ అభివృద్ధికి పాటుపడిన  మాలి కాంతరెడ్డి గారికి వేములపల్లి ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలుపుచున్నాము  ఈ పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్న మత్స సహకార  చైర్మన్ పందిరి శ్రీనివాస్ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు తంగేళ్ల సత్తిరెడ్డి ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు పుట్టల  కొమ్ము వెంకన్న మరియు మత్స సహకార సంఘ సభ్యులు

## శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

*వేములపల్లి ఫిబ్రవరి 19*



వావ్వేములపల్లి మండలం అన్నపరెడ్డిగూడెం గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ 395 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ధర్మ స్థాపన కోసం సామ్రాజ్యం స్థాపించిన యోధుడు శౌర్యానికి, ధైర్యానికి ప్రతీక హిందూ హృదయ సామ్రాట్ శివాజీ మహారాజ్ అని కొనియాడారు. మారాటాల సామ్రాజ్యం కోసం స్వరాజ్యం కోసం పోరాడి ప్రాణాలు అర్పించిన గొప్ప యోధుడని,ధర్మస్థాపనకై అతను చేసిన పోరాటం నేటి తరానికి ఆదర్శమని అన్నారు.

## స్నేహితురాలు కుటుంబానికి విద్యార్థుల ఆర్థిక సాయం

*:వేములపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాత వార్త:*

తనతో పాటు చదువుతున్న తోటి విద్యార్థి అకాల మరణం చెందడంతో ఆ కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేసి విద్యార్థులు మానవత్వం చాటుకున్నారు. వేములపల్లి మండల కేంద్రానికి చెందిన గుండెబోయిన ఈశ్వరి గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. స్నేహితురాలు మృతితో కుటుంబం కుంగిపోకుండా తోడుగా మేమున్నామంటూ మిర్యాలగూడ పట్టణంలోని అభ్యాస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు చెందిన విద్యార్థులు 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి మానవత్వం చాటుకున్నారు. చిన్నతనంలో విద్యార్థులు చేసిన సహకారానికి పాఠశాల చైర్మన్ వంగాల పుష్పలత నిరంజన్ రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.



## ఘనంగా బంగారు విమాన గోపురా కుంభాభిషేక సంప్రోక్షణ ఉత్సవాలు

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*



ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయంలో బంగారు విమాన గోపుర కుంభాభిషేక సంప్రోక్షణ ఉత్సవాలు అత్యంత వైభవంగా బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అర్చకస్వాములు ఉదయం 7.45 నిమిషాలకు భగవర్ అమజ్ఞ స్వస్తి వాచనము, శ్రీ విశ్వక్సేనారాధన, పుణ్యాలవాచనము, రక్షాబంధనము, ఋత్విక‌వరణము, మృత్సంగ్రహణము, పర్యగ్నికరణము, తిరువీధి సేవ, యాగశాల ప్రవేశము, అఖండ దీపారాధన, + పద్యాంకురార్పణ, ద్వారతోరణ ధ్వజకుంభారాధన, అగ్ని ప్రతిష్ట, నిత్య హోమము, మూల మంత్ర మూర్తి మంత్ర హవనము, నిత్య పూర్ణాహుతి, నివేదన, వీరాజన మంత్రపుష్పము, శాత్తుమురై, తీర్థ ప్రసాదగోష్ఠి నిర్వహించారు. సాయంత్రం 6.00 గం లకు శ్రీ విష్ణు సహస్రనామ పారాయణ, ద్వారాది కుంభార్చన, బింబ, కుంభ, మండల, అగ్ని ఆనాధన, మూర్తి మంత్ర హెమములు, వారుగానువాక హోమము, జలాధివాసము, నిత్యపూర్ణాహంతి, నివేదన, తీర్థప్రసాదగోష్ఠి, తిరువీధిసేవ, ఆలయంలోకి వేంచేపు చేశారు.

## చత్రపతి శివాజీ జయంతి సందర్బంగా బైక్ ర్యాలీ

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*



హిందూ సామ్రాట్ చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా యాదగిరిగుట్ట పట్టణంలో బజరంగ్దళ్ ఆధ్వర్యంలో పట్టణంలోని కొత్త గుండ్లపల్లి నుండి నగర వీధుల గుండా పాత గుండ్లపల్లి వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో సుమారు 200 మంది యువకులు పాల్గొన్నారు. చత్రపతి శివాజీ యొక్క ఆశయ సాధనకు హిందూ ధర్మం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు రాఘవుల సాయి కిరణ్, బజరంగ్దళ్ పట్టణ అధ్యక్షులు కంసాని హరీష్, దూసరి ప్రవీణ్, నారా భానుచందర్ వెలిశాల మహేష్, ఎర్ర ఉపేందర్ రెడ్డి, శివరాత్రి శ్రీశైలం, బిజెపి జిల్లా కార్యదర్శి పట్టణ బిజెపి అధ్యక్షులు ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి ఆకుల చంద్రమోళి, నరేష్,సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేటలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

*రాజాపేట, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త*

రాజపేట మండల కేంద్రం లో బుధవారం చత్రపతి శివాజీ మహారాజ్  395వ, జయంతి సందర్భంగా రాజపేట చౌరస్తాలో విగ్రహానికి పూలమాలలతో జయంతి ఉత్స వాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎర్ర గోకుల రాజు, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, ప్రముఖ న్యాయవాది పెంట రమేష్, అంకతి భాస్కర్,  ఐరేని పరుశురాములు,  సంఘం వేణు, ఆడేపు గణేష్,  సిద్దులు, ఉల్లి రమేష్, సోమసాని శేఖర్, దిడ్డి సత్య నారాయణ  తదితరులు పాల్గొన్నారు.రాజపేట ఛత్రపతి శివాజీ చౌరస్తా వద్ద హిందూ సామ్రాట్ శ్రీశ్రీశ్రీ ఛత్రపతిక శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఘనంగా ఉత్స వాలు నిర్వహించగా కార్యక్రమంలో బిజెపి మండలపార్టీ అధ్యక్షుడు మేకల రమేష్, రాజపేట మండలసామాజికవేత్త నాయకులు గౌటె లక్ష్మణ్,  బిజేపీ నాయకులు బూర్గు శేఖర్ రెడ్డి, దాచేపల్లి శ్రీనివాస్, అంకతి భాస్కర్, ఎర్రగోకుల వినోద్, మెందు భగవాన్ రెడ్డి, పారుపల్లి మాజీ సర్పంచి గౌర బక్కయ్య, మహ్మద్ ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

*తుర్క పల్లి, ఫిబ్రవరి 19 ప్రభాత వార్త*



తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ  సందర్భంగా పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు బల్ల ఉపేందర్ రావు మాట్లాడుతూ శివాజీ ధైర్య సాహసాలు నేటి యువతకు ఆదర్శం అని అన్నారు. శివాజీ మహారాజ్ ఈ దేశం పట్ల చూపిన నిబద్ధత ప్రతి ఒక్క విద్యార్థి ఉనికి ఉచ్చుకోవాలని స్వార్థాన్ని స్వార్థాన్ని వీడి దేశం కోసం పనిచేసే నైజాంని అలవర్చుకోవాలని అన్నారు. దేశం మనకేమిచ్చిందని కాదని దేశం కోసం మనం కూడా కొంత ఇవ్వడానికి సన్నద్ధం కావాలని, యువత, విద్యార్థులు ఇలాంటి దేశభక్తుల జీవిత చరిత్రను చదవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దేశ శ్రీనివాసచారి ,పలుగుల సతీష్ కుమార్, దూదిపాల జ్యోతి, ముసుకుల సుజాత, చింతలపూడి విశ్వేశ్వరరావు, శ్రీ రామ్భట్ల మాధురి, భాషట్టి విష్ణు, బీరవెల్లి హరిత, బండి మధుకర్, రాజమైన అంబాజీ, ఆదరాసు పల్లి వెంకటలక్ష్మి, మల్లం చంద్రమోళి, విద్యార్థులు పాల్గొన్నారు

## జై శ్రీరాం ఫౌండేషన్ సాయం

*రాజాపేట, ఫిబ్రవరి 19*



ఉప్పరి నర్సయ్య (గుడ్డి)(బంటుగూడెం)లో  మృతి చెందగా బుధవారం ఆ కుటుంబనికి  జై శ్రీరాం ఫౌండేషన్ వారు 5000 ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమం లో గాండ్ల నర్సింగ రావు, చెలమపల్లి లక్ష్మన్, చిగుళ్ల బిరయ్య,బెడిదే కృష్ణ,చింతం వేణు, దిడ్డి నరయ్య,బురుగు శేఖర్,సంగం మధు,కోయ మధు,గడ్డం కృష్ణ,కర్రె కనుకెయ్య కాలనీ వాసులు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి అండగా నిలిచిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్.

*చిట్యాల, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:*

మండలం లోని చల్లగరిగే గ్రామానికి చెందిన పొలంపల్లి బిక్షపతి సతీమణి పోలంపల్లి నీలమ్మ  ఇటీవల గుండెపోటుతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న  ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి  మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు . అనంతరం రూ 3 వేల రూపాయల ఆర్థిక సహాయం  అందించారు. మృతురాలి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో  సాగర సంగం జిల్లా ప్రెసిడెంట్ దేవునూరి చంద్రమోళి  , చల్లగరిగే హైస్కూల్ విద్యా కమిటీ మాజీ చైర్మన్ కనుకుల ప్రభాకర్ , సాగర సంగం జిల్లా కోశాధికారి పొలంపల్లి సుధాకర్  సాగర సంగం గ్రామ అధ్యక్షులు పొలంపల్లి అనిల్, కాటిపెల్లి సదానందం, కొల్లూరి రాకేష్, పొలంపల్లి రాజు, పొలంపల్లి శ్రీనివాస్,  తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పై ఆరోపణ చేస్తూ.

### మృతుడి బంధువులు జాతీయ రహదారిపై ధర్నా..

*భూపాలపల్లి టౌన్, ఫిబ్రవరి 19,*

_యశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో హత్యకు గురైన నాగవల్లి రాజలింగమూర్తి కుటుంబ సభ్యులు రాత్రి  అంబేద్కర్ చౌరస్తాలో జాతీయ రహదారిపై న్యాయం చేయాలని నిందితులను శిక్షించాలని మాజీ ఎమ్మెల్యే రమణారెడ్డి పై ఆరోపణలు చేస్తూ  జాతీయ రహదారిపై రాజలింగమూర్తి కుటుంబ సభ్యులు ధర్నా నిర్వహించారు. అక్కడికి చేరుకున్న పోలీసులు పరిస్థితిని సమీక్షిస్తున్నారు.